కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 4, జనవరి 2025 16 పేజీలు

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం



కలెక్టర్ పమేలా సత్పతి

9లో..

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా





ప్రభుత్వ అవసరాల నిమిత్తం అప్పజెప్పిన భూమిలోనే పాగా

ఇష్టారాజ్యంగా ఆక్రమణ,రేకుల షెడ్ల నిర్మాణం

అటువైపు చూడని అధికారులు

చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త: ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి సొంత భూమిలో మాదిరిగా రెండు రేకుల షెడ్లను నిర్మాణం చేసి ఆక్రమించుకున్నారు.ప్రభుత్వం అవసరాలకు నిమిత్తం తీసుకున్న భూమిలోనే పాగా వేశారు.యదేచ్ఛగా సుమారు 6 నుండి 8 ఎకరాల వరకు ఇష్టరాజ్యంగా ఆక్రమణ చేశారు.సర్కారు భూములకు హద్దురాలు లేకపోవడంతో గుట్టు చప్పుడు కాకుండా ఆక్రమిస్తున్నారు.ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే అడిగేవారు ఉండరనే ధీమాతో భూములను ఆక్రమించుకొని స్వాధీన పరచుకోవడం గమ నార్హం..

వివరాలు 16వ పేజీలో...

# బాల కార్మిక వ్యవస్థను రూపు మాపుదాం

ఆపరేషన్ స్మైల్ IIను విజయవంతం చేద్దాం

బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



16లో..

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

బాలా కార్మికులు కనిపిస్తే సమాచారం అందించాలని, ఆపరేషన్ స్మైల్ 11 ను విజయవంతం చేద్దాం,బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ 11 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం జనవరి 01 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ 11ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు.ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని, క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని అన్నారు.ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు..

# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

16లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# వేములవాడ బిసి సంక్షేమ హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



16లో..

- మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా
- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ముద్రించిన 2025 డైరీని అధ్యక్షులు మద్దెల దినేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని ఎసిపి కార్యాలయంలో ఎసిపి మడత రమేష్, వన్‌టౌన్ ఇంద్ర సేనా రెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజలకు మంచి జరగాలని, మంచి సమాజం కోసం పాటు పడుతున్న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక అధ్యక్షులు మంచికట్ల దయాకర్, ఉపాధ్యక్షులు చంద్రకళ, కంది సుజాత, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు రేణికుంట్ల నరేంద్ర, నవీన్ కుమార్, గంగారపు సురేష్, కొమ్మ చందు యాదవ్ తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న గోలివాడ చంద్రకళ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన గోలివాడ చంద్రకళ సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను బిసి మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా కార్మిక క్షేత్రమైన రామగుండం నియోజక వర్గంలో మహిళా సాధికారత, మహిళా అభ్యుదయం కోసం కృషి చేస్తున్న గోలివాడ చంద్రకళకు ఆమె సేవలను గుర్తించి ప్రతిభ పురస్కారాల కమిటీ చైర్మన్ మణి మంజరీ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న గోలివాడ చంద్రకళను పలువురు అభినందించారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినీలను ప్రధానోపాధ్యాయులు ఎన్.సుందర్ రావు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ముందుగా సావిత్రి బాయయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అరిపంచారు. అనంతరం హెడ్ మాస్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారత, సమాజంలో ఉపాధ్యాయినీ యొక్క పాత్రి, సావిత్రి బాయి పూలే జీవిత చరిత్ర విశేషాలు, గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలనీలో తాగుబోతు హల్ చల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని తెలంగాణ చౌరస్తా వద్ద నడి రోడ్డుపై శుక్రవారం ఓ తాగుబోతు హల్చల్ సృష్టించాడు. చౌరస్తాలో పోలీసులు రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో పట్టుబడిన యువకుడు తనను ఆపినందుకు ఆగ్రహంతో డ్యూటీలో ఉన్న పోలీసు మీదకు వెళ్లాడు. తల్లి చెల్లి వారించిన వినకుండా డ్యూటీలో ఉన్న పోలీసులతో వాగ్వాదం చేశాడు. బ్రీత్ ఎనలైజర్ నాకే పెడతారా ఊదనంటూ మీ అంతు చూస్తా అంటూ సెంటర్‌లో హల్చల్ చేశాడు. ప్రస్తుతం ఈ విషయం యైటింక్లయిన్‌కాలనీలో హాట్ టాపిక్‌గా మారింది.

## బాలికల విద్యకు పాఠశాలలు స్థాపించిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే

కొనరావుపేట, ప్రభాతవార్త.

దేశంలో బాలికల విద్యకై పాఠశాలలు స్థాపించిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే ప్రిన్సిపల్ ఆర్.కేదారేశ్వర్ అన్నారు. కొనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆర్.కేదారేశ్వర్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దళిత వర్గాల అభ్యున్నతి, అగ్ర వర్ణాలకు వ్యతిరేకంగా ముఖ్యంగా మహిళల హక్కుల కొరకు పోరాటం చేయడం జరిగిందని, తన తొలి గురువు అయిన భర్త జ్యోతి రావు పూలే ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి సమాజంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో మహిళా అధ్యాపకులైన రాయల ఝాన్సీ లక్ష్మి, షాహనాలను ఘనంగా సన్మానించారు.

## ప్రతిభ కనబరిచిన జడ్పిహెచ్ఎస్ కనగర్తి విద్యార్థినీలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ఇంగ్లీష్ ఒలంపియాడ్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో జడ్పిహెచ్ఎస్ కనగర్తి విద్యార్థినీలు స్పెల్ విజార్డ్‌లో పి.శరణ్య రెండవ స్థానం, ఎలోక్షన్ విభాగంలో వి.రుచిత రెండవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయులు ఎం.వినోద్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సావిత్రి బాయి పూలే 194వ జయంతిని పెద్దపల్లి ఐటిఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్లు మల్లికార్జున్, శ్రీనివాస్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ వేడుకలలో పలువురు సావిత్రి బాయి పూలే త్యాగాలను కొనియాడారు. తర్వాత విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలతోపాటు ఆటల పోటీలు నిర్వహించి, పెన్నులు అందజేశారు. అదేవిధంగా కళాశాలలో పని చేస్తున్న మహిళా అధ్యాపకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఆలరించిన ముందస్తు బోగి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మకర సంక్రాంతిని పురస్కరించుకొని ఫెంటాస్టిక్ కిడ్డీ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని లక్ష్మినగర్‌లో నిర్వహించిన ముందస్తు బోగి వేడుకలు ఆలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై మహిళలతో కలిసి బోగి మంట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బోగి మంటలు వేసి ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు. మహిళలు తయారు చేసుకొని వచ్చిన సంక్రాంతి పిండి వంటలను ప్రత్యేకంగా వేసిన ముగ్గులో ఉంచారు. సంక్రాంతి పండుగ ముగ్గులు, గొబ్బెమ్మలు, పిండి వంటకాలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగకు రైతులు పండించిన పంట చేతి రావడంతో పల్లెల్లో రైతులు, ప్రజలు సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సంక్రాంతి పండగ అందరి జీవితాల్లో సంతోషాలను నింపాలను కోరుకున్నారు.

## మాంజ వాడకం నిషేధం: గోదావరిఖని ఎసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజపై నిషేధం ఉన్నట్లు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎసిపి హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ తర్వాత చైనా మాంజ వ్యర్థాల వల్ల పక్షులతోపాటు మనుషులకు హాని కలుగుతుందని గోదావరిఖని ఎసిపి తెలిపారు. చైనా మాంజ అమ్మిన, నిలువ, రవాణా చేసిన ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

## చికిత్స వైద్య ఖర్చులకు ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని జిల్లెలపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజేశం కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ క్రమంలో నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకుడు బాధితుని కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేశారు. లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మైదంబండ, పోతారం వద్ద ట్రెంచ్ పనులు

ముత్తారం, ప్రభాతవార్త.

గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండలంలోని మైదంబండ, పోతారం గ్రామాల్లో శుక్రవారం తహశీల్దార్ సుమన్, ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో ట్రెంచ్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులకు రైతులు, ప్రజలు సహకరించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, భూములు కొల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని, ప్రతి రైతుకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐ రాజబాబు, శ్రీధర్, మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వ విప్ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మామిడిపల్లి, మరిమడ్ల గ్రామాలకు చెందిన బడుగు శ్రీనివాస్, ఎలాల్ల లచ్చవ్వ, లక్కం లింబవ్వలు ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గొట్టే రుక్మిణి, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## జమ్మికుంట మారుతినగర్ లో లారీలని ఆపిన కాలనీ వాసులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

రోడ్డు నిర్మాణం లేదని లారీలతో ఇబ్బందిగా ఉందని 15 ఏళ్లుగా మేము లారీలు నడిచే దుమ్ముతో, రోడ్డులేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. లారీల రాకపోకలతో దుమ్ముకి ఇబ్బందులు, యాక్సిడెంటులు అవుతున్నాయి. గతంలో కూడా ఎలానే జరిగితే కూడా పట్టించుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు లక్కపురుగుతో ఇబ్బందులు పడుతూ ఏళ్ల గడిచిన పరిష్కారం కావట్లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన కౌన్సిలర్ పొనగంటి శ్రీలత సంపత్ వార్డు సమస్య తెలువగానే వచ్చి సమస్యపై స్పందించి సమస్యను పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

## ఎల్ఓసి అందజేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన నీల సుదర్శన్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ వద్ద దరఖాస్తు చేసుకున్నారు. అతనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆద్వర్యంలో ఈ రూ. 75 వేల ఎల్ఓసి రాగా శుక్రవారం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్, నాయకులు మధుకర్ రెడ్డి, గడ్డం కుమార్, జగన్ రెడ్డి ల ఆద్వర్యంలో ప్రణవ్ అందజేయడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. రాజిరెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ మహిళా అధ్యాపకులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని, ఒక పేద కుటుంబం నుండి నిరక్షరాస్యురాలైన సావిత్రిబాయి పూలే ఇంటి వద్దనే చదువుకొని తొలి భారతీయ మహిళా టీచర్ గా ఎదిగిందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా అధ్యాపకురాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథ పాలకులు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు సిహెచ్ భాస్కర్, కత్తరశాల శోబన్ బాబు, రవీందర్, జైపాల్ రెడ్డి, మహిళా అధ్యాపకులు కరుణ, కల్పన, శైలజ, సుమలత, స్వప్న, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త:

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను చందుర్తిలో తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి తాహ సిల్దార్ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహ సిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నవీన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవము

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

భారతదేశ మొదటి మహిళా అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధ్యాపక సిబ్బంది సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలికలు చదువుకోవడం నేరంగా పరిగణించబడుతున్న కాలంలో, పురుషాధిక్య సమాజాన్ని ఎదురించి బాలికల విద్య, అస్పృశ్యుల విద్య కోసం సావిత్రిబాయి 52 విద్యాలయాలను స్థాపించారని వక్తలు కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సుద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా, సుమేర, శ్రీలత, శిల్ప, మాధవి, స్వరూప, గంగా భవాని, మాధవి లత, ప్రియాంక, వసంత, శ్రీవాణి, రాజయ్య, జగన్, సాజిద్, మాజీద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు

## బెస్ట్ లెక్చరర్ గా అవార్డు స్వీకరించిన రచన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందపల్లి లో నివాసం ఉంటున్న గగడం రచన కు శుక్రవారం హైదరాబాదులో రవీంద్ర భారతిలో బెస్ట్ లెక్చరర్ గా అవార్డు వార్డ్ స్వీకరించింది. హైదరాబాదులో రవీంద్ర భారతిలో మంజరి అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా రవీం ద్ర భారతి అవార్డు స్వీకరించారు. అవార్డు సేకరించిన రాసిన కు మిత్రులు బంధువులు తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు

## మహిళా సాధికారతకి కృషి చేసిన మహనీయులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణములోని రామకృష్ణ డిగ్రీ పి జీ కళాశాలలో వీరనారి మహాత్మా సావిత్రీ బాయి పూలే 194 వ జయంతి తెలంగాణ రాష్ట్ర బి.సి.యువజన సంఘ ము అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భం గా బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణ మాట్లాడుతూ గొప్ప మానవతా మూర్తి ,సంఘ సంస్కర్త సావిత్రీ భాయ్ పూలే వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి,విద్యార్థుల విద్యా భ్యాసం కోసం అలు పెరుగని కృషి చేసిన యోధులు,మహానుభావులు,వీరనారి సావిత్రీ భాయ్ పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సి న బాధ్యత యువ భారతీయుల భుజస్కంధాలపై ఉంది అని ఆశిస్తూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానీయులని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రీ భాయ్ పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని కొనియాడారు. సావిత్రీ భాయ్ పూలే 194 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, రాజ్ కుమార్, నాగరాజు, భూమారెడ్డి, రాజ గణేష్, నరేందర్, నాగభూషణ్, మనోహర్, శ్రీనివాస్,జితేంద్ర చారి.బి సి సంఘం నాయ కులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయురాలని సన్మానించిన జిల్లా కలెక్టర్

ప్రభాత వార్త, ఎలిగేడు:



ఎలిగేడు ఎలిగేడు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న అల్వాల ఉమారాణి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక కావడంతో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సన్మానం పొందారు ఈ కార్యక్రమంలో డివో మాధవి పాల్గొన్నారు ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం పట్ల ఎంఈఓ నరేంద్ర చారి కాంప్లెక్స్ హెచ్ఎం గంధ్ర దేవేందర్రావులతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## దేశ ప్రజలకు ఆదర్శం సావిత్రీ భాయి పూలే

ప్రభాతవార్త ,ఇల్లంతకుం ట:

భారతదేశం లో బాలికల మరియు అనగారిన వర్గాల విద్య కోసం విశేష కృషి చేసిన మహనీయురాలు సావిత్రి భాయి పూలే అని శుక్రవారం పలువురు కొనియాడారు . ఎన్నో పాఠశాలలు నెలకొల్పి సామాజిక అడ్డం కులను అధిగమించి మహిళలకు చైతన్య బాట పరిచిన మహానీ యురాలు అన్నారు . మరియు భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మాతా సావిత్రీ భాయీ పూలే జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి ఘన నివాళి అర్పించారు . మరియు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాతో ప సన్మానించారు . ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు , ఉపాధ్యాయులు , తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారిణి సావిత్రి భాయి పూలే

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే జయంతి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ జైపాల్ రెడ్డి అధ్యాపకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటంకు పూలమాలవేసి మహాత్మ జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం చేసిన కృషి, సేవలను కొనియాడుతూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా బేటి పడావో అంటూ బాలికల విద్య కోసం పరితపించి సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ప్రసిద్ధికెక్కిన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలకు చెందిన మహిళ లెక్చరర్లు జయశీల, దీక్షిత లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రమోద్ కుమార్, బాలకృష్ణ రెడ్డి, అనిల్ కుమార్, నర్సయ్య, సుమన్ ప్రవీణ్, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## స్ట్రక్చర్ సమావేశాలను గుర్తింపు సంఘంగా గెలిచాక ఏర్పాటు చేయిస్తున్నాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో గత ఐదు సంవత్సరాలుగా నిర్వహించని స్ట్రక్చర్ సమావేశాలను గుర్తింపు సంఘంగా ఎఐటియుసి గెలిచాక నిర్వహించేలా యాజమాన్యంతో మాట్లాడి సమావేశాలు ఏర్పాటు చేస్తూ కార్మికుల సమస్యలపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిపై ఎఐటియుసి గేట్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 28న డైరెక్టర్ లెవల్‌లో సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో ప్రధాన సమస్యలు మైనింగ్ స్టాఫ్, ఈఅండ్ఎం, సూపర్ వైజర్స్, ట్రేడ్స్‌మెన్, ఈపి ఆపరేటర్స్, మెడికల అన్‌ఫిట్ అయితే సూటబుల్ జాబ్ ఇప్పించడం తదితర సమస్యలపై మాట్లాడామని తెలిపారు. అదేవిధంగా జిఎం లెవల్ స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నెలకొన్న అబ్దుల్ కలాం స్టేడియంలో ఓపెన్ జిమ్, వికెపి మైన్‌లో 579 మంది కార్మికులకు కట్ చేసి అండర్ గ్రౌండ్ అలవెన్సులు తిరిగి ఇప్పించడం, ఇలా ఎన్నో సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యంను ఒప్పించడం జరిగిందని తెలిపారు. ఎఐటియుసి కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తుందని, ఎఐటియుసిపై తప్పుడు ప్రచారాలు చేసే యూనియన్ల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం పలువురు యువ కార్మికులు ఎఐటియుసిలో చేరారు. ఈ సమావేశంలో నాయకులు బి.అన్నా రావు, మామిడి తిరుపతి, బొట్ల సంపత్, బొంత రాజు, విజయ్, రోహిత్ రెడ్డి, అరవింద్, మోహన్, రాకేష్, సది, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్ ను అందించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ఎలిగేడు:



కాట్నపల్లి గ్రామానికి చెందిన అంజమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుండగా నిరుపేద కుటుంబం కావడంతో శుక్రవారం ఎలిగేడు మండలం శివ పెల్లి గ్రామంలోని ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు 1,50,000 చెక్కులు అందించాడు

## ముగిసిన సిడిపిఓ ఆన్లైన్ పరీక్ష

రామగిరి ప్రభాతవార్త:

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో శుక్రవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సిడిపిఓ ఉద్యోగాలకు జరిగిన ఆన్లైన్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ,సాయంత్రం రెండు పేపర్లకు జరిగిన పరీక్షలో వందమంది అభ్యర్థులకు గాను 52 మంది హాజరు కాగా 48 మంది గైర్హాజరైనరని కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన అనంతరం లోనికి అనుమతించారు. పరీక్ష పర్యవేక్షించేందుకు ప్రత్యేక పరిశీలకున్ని నియమించగా ప్రత్యేక తనిఖీ అధికారి రామగిరి ఎమ్మార్వో రామచంద్రరావు పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.

## జాతీయ అవార్డులు అందుకున్న ఇబ్రహీం, శంకర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనికి చెందిన ఈదునూరి శంకర్, ఇన్‌కంట్యాక్స్ ఆడిటర్ ఎండి.ఇబ్రహీం జాతీయ అవార్డులు అందుకున్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్, అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని మహారాష్ట్ర సదన్‌లోని ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన వేడుకల సందర్భంగా అంబేద్కర్ భారత్ భూషణ్ అవార్డును ఈదునూరి శంకర్, అంబేద్కర్ నేషనల్ ఎక్సలెన్సీ అవార్డును ఇన్‌కంట్యాక్స్ ఆడిటర్ ఎండి.ఇబ్రహీంలకు నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్ మెంబర్ రించన్ లామో, మాజీ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి మీనాక్షి లేకి చేతుల మీదుగా ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారిని పలువురు అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## దాడి సంఘటనలో ముగ్గురిపై కేసు నమోదు

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రానికి చెందిన మాదాసు గంగాధర్ అనే వ్యక్తి డిసెంబర్ 21వ తేదీన అప్పుల విషయంలో స్టేటస్ పెట్టుకోగా ఇది గమనించిన మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మొగిలి రాజుతో పాటు చందుర్తికి చెందిన మోతే భరత్, కైర మధులు దూషించగా రాజు చేతులతో గంగాధర్ పై దాడి చేయగా ఈ ఘటనపై గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

బుగ్గారం ప్రభాతవార్త 3 జనవరి :



జగిత్యాల జిల్లా బుగ్గార మండలం గోపులాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త కళ్లెం మోహన్ తండ్రి గారైన కళ్లెం లింగన్న 70సం.ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు మండల కార్యకర్తలు పాల్గొన్నారు

## నిజాయితీ తో మానవత్వం చాటుకున్న టాటా ఏసీ డ్రైవర్ అట్టెం శ్రీనివాస్

మంథని ప్రభాతవా ర్త



మంథని బస్ స్టేషన్ లో గురువారం తాడిచెర్లకు చెందిన తాంద్ర లక్ష్మణ్ అనే వ్యక్తి తన ఇంటికి వెళ్ళే తొందరలో మంథని బస్టాండ్ లో రూ. 45,500రూపాయలు ఉన్న బ్యాగ్ ను పోగొట్టుకోగా బోయిన్ పేటకు చెందిన టాటా ఏసీ డ్రైవర్ అట్టర్ శ్రీనివాస్ ముదిరాజ కు బ్యాగ్ దొరకగా దానిని నిజాయితీతో పోలీస్ స్టేషన్లో అప్ప అప్పగించారు. మంథని ఎ ఎస్ ఐ మల్లయ్య బ్యాగు పోగొట్టుకున్న వారిని గుర్తించి వారు తాడిచెర్ల చెందినవారుగా నిర్ధారించుకున్న పిదప. బ్యాంకు పోగొట్టుకున్న తాంద్ర లక్ష్మణ్ ను పిలిపించి డబ్బులున్న బ్యాగులు అప్పగించారు. కాగా నిజాయితీతో బ్యాగులు పోలీసులకు అప్పగించి బాధితులకి అందించే విధంగా సహకరించిన బోయినపేటకు చెందిన టాటా ఏసీ డ్రైవర్ శ్రీనివాస ముదిరాజును ఏఎస్ఐ మల్లయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రపురి టాటా ఏసీ యూనీయన్ అధ్యక్షులు తీగల సమ్మయ్య గారు కోశాధికారి రౌతు రమేష్ గారు మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ గారు తాడిచెర్ల కు చెందిన ఇందారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య సంఘాల అక్రమాల ఫిర్యాదుపై విచారణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సమైక్య సంఘాల అక్రమాల ఫిర్యాదుపై సంఘాల అధికారులు టిఎంసి మౌనిక, సిఓలు ఊర్మిళ, శ్వేతలు శుక్రవారం విచారణ నిర్వహించారు. యైటింక్లయిన్‌కాలనీలోని 15వ డివిజన్‌లో సోమవారం మార్కెట్ వద్ద సంఘ సభ్యులతో, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధికారి మౌనిక మాట్లాడుతూ క్రాంతి సంఘం సభ్యురాలు తాటిపాముల రాజ్యలక్ష్మి ఎస్‌హెచ్‌జి 12.12.2024న అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేవారని, అధికారుల ఆదేశాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానీ రెండు గంటల పాటు నిరీక్షించిన సభ్యులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడంతో విచారణను వాయిదా వేయడం జరిగిందని, సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. .

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే194 జయంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మహిళ ఉపాధ్యాయురాళ్లకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 174 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం, చైతన్యవంతం చేయడం కోసం పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. మహిళలను విద్యావంతురాలను చేయడంతో పాటు ఆమె సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారన్నారు. ఆమె మహిళల కోసం చేసిన సేవలను మరువలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య ,బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, మాల సంఘం అధ్యక్షుడు పోట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, పసుల కృష్ణ ప్రసాద్ ,సామల దశరథం, ఎడ్ల ప్రభాకర్, సామల రాజు నరసయ్య, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు, అఖిల్ అహ్మద్, ముక్క కవిత, రాచర్ల హరిత, చిలువేరి కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ భూముల ఆక్రమణ నేరం

ఫారెస్ట్ రేంజ్ అధికారి షౌకత్ అలీ.

మెట్ పల్లి, ప్రభాతవార్త:



అటవీశాఖ భూముల ఆక్రమణ చట్టరీత్యా నేరమని, అటవీ సంపద ధ్వంసం చేసి భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మెట్పల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి షౌకత్ అలీ హెచ్చరించారు.మెటుపల్లి మండలంలోని రంగా రావుపేట బీట్ పరిధిలో ఉన్న పాటిమీదితండా గ్రామ శివారులో అటవీ భూమిని చదును చేసి విద్యుత్ స్తంబాలు,తీగలు ఏర్పాటు చేసినట్లు ఆత్మకూర్ గ్రామస్తులు ఇటీవల జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో పిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో.. మెట్పల్లి విద్యుత్ ఏడీఈ మనోహర్,అటవీశాఖ అధికారులతో కలిసి మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి శుక్రవారం పాటిమీది తండా గ్రామంలో పోలీసు బందోభస్తు మధ్య ఆక్రమిత అటవీ భూములను సందర్శించి, అటవీ భూమిలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంబాలు, విద్యుత్ తీగలను తొలగించారు. అనంతరం అటవీ అధికారులు, పోలీసులు ఆత్మకూర్ గ్రామంలో ఆయా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆత్మకూర్, ఆత్మనగర్, రంగరావుపేట, పాటిమీదతండా గ్రామాల్లో సుమారు వందల ఎకరాల అటవీ భూమిని చదును చేసి ఆక్రమ్మిచినా,పిర్యాదు చేసినా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అడవిలో పచ్చని వనాలతో ఆహ్లాదకరంగా ఉండే భూముల్లో చెట్లను నరికి, కబ్జాకు పాల్పడి వ్యవసాయ భూములుగా మార్చడంతో అడవీ జంతువులు, చిరుత పులి సంచారిస్తుందని, ఆటవీ భూములు, చెట్లను కాపాడేందుకు గ్రామాల మధ్య సరిహద్దులను ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి మాట్లాడుతూ.. ఫారెస్ట్ పరిధిలోకి అక్రమంగా చొరబడి భూములను కబ్జాలకు పాల్పడేందుకు యత్నిస్తే కేసులు నమోదు చేసి,భూములను స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. అటవీ భూమి సర్వే చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కరిస్తామన్నారు.ఇక పై ఎవరైనా అటవీ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే అధికారులకు తెలియజేయాలని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటమన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ ఐ లు కిరణ్ కుమార్,రాజు, అనిల్,ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అరుణ్ కుమార్, చైతన్యశ్రీ, బీట్ అధికారులు,పోలీసు సిబ్బంది,ఆయా గ్రామాల ప్రజలు, పాల్గొన్నారు.

## ప్రసాదంలో పరమాత్ముని అనుగ్రహం

బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల, ప్రభాతవార్త :

నోములు, పూజలు, వ్రతాల సమయంలో ఇచ్చే ప్రసాదంలోనే పరమాత్ముని అనుగ్రహం నిక్షిప్తమై ఉంటుందని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఖిఅష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంఖిలో భాగంగా శుక్రవారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ భగవత్ ప్రసాదాన్ని తర్వాత తిందామని ఉపేక్షించడం సరికాదని, ఆలస్యమైనా కొద్ది ప్రసాదంలో ఉన్న శక్తి తగ్గిపోతుందన్నారు. బ్రహ్మవైవర్త మహాపురాణంలోని కార్తికేయ స్వామి అవతార విశేషాలను మహేశ్వరశర్మ సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు ఒడ్నాల రామారావు, వనపర్తి చంద్రం, చలిగంటి వినోద్, పిన్నంశెట్టి భానుమూర్తి, మంచాల రాజలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికలపై మార్గ నిర్దేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో సంస్థాగత మార్గదర్శనం, మండల నూతన అధ్యక్ష కార్యవర్గ నియామకాలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల మండల బిజెపి ఇన్చార్జి ఏలేటి నరేంధర్ రెడ్డి కోరుట్ల బిజెపి మండల శాఖ నియామకాలపై, సంస్థగత ఎన్నికలపై నాయకులనుంచి అభిప్రాయాలు సేకరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్, మండల అధ్యక్షులు పంచిరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సంకు నరేంధర్, మండల, జిల్లా పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ జగిత్యాల బ్రాంచ్ వారి క్యాలెండర్ ఆవిష్కరణ

మేడిపల్లి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఎస్బిఐ కంట్రీ హెడ్ క్లబ్ నెంబర్ గుగ్గిళ్ళ రమేష్ కల్వకోట నూతన సంవత్సర క్యాలెండర్ ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పేద ప్రజలకు చాలా అద్భుతంగా సేవలందిస్తున్నాయి అని కొనియాడారు.. శీతీ। సేవలు దేశం మొత్తం అత్యున్నతమని, ఇలాగే ప్రజలకు మీ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,రుద్రంగి మార్కుఫెడ్ చైర్మన్ చెలకల తిరుపతి, మేడిపల్లి మాజీ ఎంపీపీ మకిలీ ఇజ్రాయిల్, యువనాయకుడు గుగ్గిళ్ల రమేష్,రుద్రంగి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, వల్లంపల్లి తాజామాజీ సర్పంచ్ వెల్మ నవీన్ రెడ్డి, బండారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు

మెట్ పల్లి, ప్రభాతవార్త:

మెటుపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ ఇసుక, మొరం తరలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా లో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో రెండు మొరం ట్రాక్టర్లు, ఒక ఇసుక టిప్పర్ ను పట్టుకున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ తెలిపారు.అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం వాటిని తహశీల్దార్ కు అప్పగించడం జరుగుతుందన్నారు. అలాగే ఆత్మనగర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలించడా నికి వినియోగిస్తున్న జేసీబీని పట్టుకున్నట్లు..వాహనాన్ని కోర్టుకు పంపనున్నట్లు ఎస్ ఐ తెలిపారు. వాగులు,గుట్టల నుండి ఇసుక, మొరం తరలించడానికి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ అన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా తిరుప్పవై సేవ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుప్పావై సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకలు నిర్వహించి, శ్రీ గోదాదేవి పాశురం ను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఆలయ విఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కళ్యాణ మండపం అభివృద్ధి పనుల అనుమతి కోసం టీటీడీకి నివేదించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త:



నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో గతంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయంలో ఏర్పాటు నిర్మించిన టువంటి కళ్యాణ మండపం పనులు నేటికీ అసంపూర్తిగా మిగిలిపోవడంతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు విజ్ఞప్తి మేరకు 60 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసింది. ఇట్టి పనుల ప్రారంభం కోసం నిబంధన మేరకు టీటీడీ తిరుమల తిరుపతి దేవస్థానంల అనుమతి అవసరం ఉండడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో ఉన్న టిటిడి కార్యాలయం నుండి తిరుమల తిరుపతి దేవస్థానంలో కార్యనిర్వహణ అధికారికి అభివృద్ధి పనులప్రారంభానికి అనుమతి కోరుతూ కార్యాలయం ద్వారా నివేదించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై నాగరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ నాగరాజులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎస్సారెస్పీ స్కూల్ క్యాంప్ గడి పాఠశాలలో సావిత్రి బాయి పూలె జయంతి ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు మాట్లాడుతూసావిత్రి బాయి పులే ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బ్రిటిష్ పాలన కాలంలో ఉన్న దురాచారాలను అనగా సతీసహగమనం బాల్యవివాహాలు స్త్రీల పట్ల వివక్ష మొదలగు వాటి వల్ల కలత చెందింది. సమాజంలో గల మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం పాటుపడింది. మహిళల కోసం మొదటిసారి పాఠశాలను స్థాపించింది. స్త్రీల విద్యాభివృద్ధికి పాటుపడిన ఉద్యమకారిణి. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడుతూ, సమాజంలో దురాచారాలు రూపుమాపడానికి కృషి చేసింది. కార్యక్రమం లో ఉపాధ్యాయులు పూర్ణ చందర్,సురేందర్,సురేఖ,ధన లక్ష్మి,సుమలత,విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా అధికారులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులకు మండల ఎంఈఓ లకు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో, అదనపు కలెక్టరు బి ఎస్ లత, ఏవో, హన్మంతు రావ్, ఎస్సీ వెల్ఫేర్



రాజు కుమార్, డిఇఒ, రాము, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

– జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలన్నారు.

## అయోడిన్ లోపాలపై అవగాహన పెంచుకోండి

మండల విద్యాధికారి భూమయ్య

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

మనం తీసుకొనే ఆహారంలో సమతుల్యత కోల్పోయి అయోడిన్ లోపం ఏర్పడుతుందని దీనిపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంచుకోవాలని జగిత్యాల మండల విద్యాధికారి భూమయ్య అన్నారు. ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఐటీసి సహకారంతో స్మార్ట్ ఆశీర్వాద్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం స్థానిక ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు అయోడిన్ లోపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్ ఈ వో భూమయ్య మాట్లాడుతూ మనం తీసుకొనే ఆహారంలో సరిపడా అయోడిన్ లేని ఉప్పు లభించక అనేక ఆరోగ్య సమస్య లు తలెత్తుతాయాన్నారు. అయోడిన్ లేని ఉప్పు తీసుకోవడం తో గొంతు సంబంధిత, బుద్ధి మాంద్యం, శారీరక ఎదుగుదల సమస్యలు వంటి ఎన్నో సమస్యలు ఎదురౌవుతాయని అన్నారు. ప్రతి విద్యార్థి అయోడిన్ లోపలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు అవగాహనకై చిన్న తెరపై స్లైడ్స్ ను ప్రదర్శించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమం లో ప్రోగ్రాం మేనేజర్ గుంటి రవికుమార్, రిసోర్స్ పర్సన్ వంశీ కృష్ణ, టీమ్ సభ్యులు రచన, సంధ్య, తిరుపతి, సంజన, అ పాఠశాల హెచ్ ఎమ్ చంద్రకళ, టీచర్లు బోయినిపెల్లి ఆనందరావు, సూర్య ప్రకాశ్, విద్యాదేవి, మల్లి ఖార్జున్, సంజీవయ్య, అరుణ, హరిత, సావిత్రి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జుపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేశారనీ అందులో భాగంగానే పాఠశాలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర గురించి మరియు భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్రం విద్యా హక్కు ప్రసాదించిన సేవా తాత్పర్త గల గొప్ప మహిళ ఉపాధ్యాయురాలు గూర్చి విద్యార్థులకు అవగాహన చేశారు. ఇందులో విద్యార్థులు సావిత్రిబాయి పూలే పటం చిత్రలేఖనం, వ్యాసరచన ,ఉపన్యాస పోటీలు నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను అందజేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్. నాగభూషణం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం.రమాదేవి, బి నాగరాణి, బి. స్వరూప, బి .లలిత మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల జగిత్యాల లో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ సమాజంలో విద్య ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయవలసినదిగా కోరారు. సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసే గ్రామీణ బడుగు బలహీన వర్గాల బాలికల విద్యాభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ రాజు, సురేందర్ ,సాయి మధుకర్ అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి రమణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరించారు. అధ్యక్షుడు కంటాల రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిటి బాధ్యుకు కస్తూరి సత్తయ్య,కంది రాజేశం, కస్తూరి సుధాకర్, పొట్లపల్లి సురేందర్రావు, తోకటి గంగాధర్, ముదిగంటి సంతోషం, రాజేశ్వరరావు, జివి రావు, టీపి రెడ్డి, కెవి స్వామి, గంగాధర్, ప్రభాకర్, హకీమ్ తదితరులు లు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త.

జగిత్యాల మండలం రూరల్ గ్రామం అంతర్గామా ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాళ్లు బాలె సరోజ ఎస్ ఎ జీవశాస్త్రం ఎర్రోజు అనిత ఎస్ ఎ ఫిజికల్ సైన్స్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగు సత్తయ్య మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే విద్యా రంగానికి చేసిన సేవను కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగు సత్తయ్య సీనియర్ ఉపాధ్యాయుడు శ్రీ భూపతి రావు ఉపాధ్యాయులు రజనీకర్ రెడ్డి రాజేందర్ ఫక్రుద్దీన్ శరత్ వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు పాల్గొని విద్యార్థినులకు పలు సూచనలు చేశారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ధర్మపురి అరవిందలకు పాలాభిషేకం

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్ర పటాలకు భారతీయ జనతా పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు బాలే చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు మరియు 2025 నూతన సంవత్సరం లో రైతులకు పీఎం, కిసాన్ సన్మాను యోజన నిధి కింద సంవత్సరానికి ..10,000 కు పెంచుతూ జీవో మంజూరు చేసిందని, అలాగే నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొడ్డండ్ల రాజగోపాల్, గొడ్డండ్ల రాజశేఖర్, మిట్టపల్లి రాజేందర్, అంగడి పరమేశ్వర్, రచన్, ప్రవీణ్, హరీష్, బాపు, శశిధర్, నందు, వెంకటి, పురుషోత్తం, రైతులు గంగారం, దోమకొండ బక్కన్న, కొల్లూరు భూమన్న, రాజు, లక్ష్మణ్ పాల్గొని పాలాభిషేకం చేశారు.

## ఆడపిల్లలకు ఆధునిక విద్య అందించాలి

మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

రాయికల్ ప్రభాతవార్త :



పురుషులతో సమా నంగా ఆడపిల్లలకు ఆధు నిక విద్య అందించాలనే లక్ష్యంతో సావిత్రిబాయి తన జీవితాన్ని అర్పిం చారని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అ న్నారు. శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులు పద్మజ, పాతిమబేగం, వనిత, తిరుమల, పద్మ, తరంగిణి, రజిత, హైమవతి, హర్షియ, స్వరూప లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేత కు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి తన జీవితాన్ని త్యాగం చేశారని గుర్తు చేశారు మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ జడ్ సి లు మ్యాకల రమేష్, కార్యదర్శి కడకుంట్ల నరేష్, క్లబ్ సభ్యులు వాసం ప్రసాద్, బొమ్మకంటి నవీన్, ఎర్ర సుమన్, జిల్లాల సూర్యం రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్, సత్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేర్చాలి

## మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలి అని మెట్పల్లి జూనియర్ సివిల్ జడ్జ్ అరుణ్ కుమార్ అన్నారు. సావిత్రిబాయి ఫూలే 193 వ జయంతి వేడుకలు మెట్పల్లి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కోర్టు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్పల్లి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సావిత్రిబాయి ఫూలే నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ ఫూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసిందని,ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి



బాయి పూలే అని అన్నారు . ఈ కార్యక్రమంలో మెట్పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, సెక్రెటరీ వేణుగోపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం, ఏజిపి హఫీజ్, న్యాయవాదులు వెంకటనర్సయ్య, ఓజ్జల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, స్రవంతి, సురక్ష, లక్ష్మారెడ్డి ,శంకర్ రెడ్డి, మోహన్ రెడ్డి ,తులా రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, కోమటి కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు. విద్యార్థులు సావిత్రిబాయి పూలె సేవలను గుర్తుచేసు కున్నారు. సావిత్రిబాయి పూలె జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాదినోత్సవం సందర్భంగా వర్షకొండ పాఠశాలలో విద్యావాళీంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న భారతి రాణి, నవత లను, కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలతో పాటు ఉపాధ్యాయినులు రాణి, నర్మదా, సుధారాణి, జోష్ణ లనుశాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయ భాస్కర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత దాంరాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని పాత దాంరాజ్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాట్లాడుతూ భారత దేశంలో తొలి మహిళా ఉపాద్యాయురాలిగా సావిత్రి బాయి పూలే చదువుకు దూరమైనా ఎందరో బాలికలను అక్కున చేర్చుకొని విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఆమె ను స్ఫూర్తిగా తీసుకున్న మహిళలు ఉపాద్యాయురాళ్లుగా రాణిస్తున్నారని తెలిపారు. అనంతరం మహిళా ఉపాద్యాయురాలు భవాని ని ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భాతవార్త , ఇల్లంతకుంట:

మండలంలోని తిప్పాపూర్ (గొల్లగుడిసెలు) గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లవేణి రమేశ్ ను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శుక్రవారం పరామర్శించారు .రమేష్ తల్లి అనారోగ్యంతో శుక్రవారం మరణించగా వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి , నాయకులు వెంకట నర్సింహారెడ్డి , చిలువేరి సంతోష్ రెడ్డి , రమేశ్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులను కేటాయించండి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య గురువారం సాయంత్రం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు సమర్పించిన పత్రంలో విజ్ఞప్తి చేశారు. కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం లేదని, తరగతి గదులలో సీలింగ్ లేదని, అదేవిధంగా కింద ఫ్లోరింగ్ కూడా లేదని , కిటికీలు ,దర్వాజలు, వెంటిలేషన్ వంటి సౌకర్యాలు లేక విద్యార్థులు నానా పాట్లు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వెంటనే 10 లక్షల రూపాయలను మంజూరు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కు బొకేను అందజేసారు. కలెక్టరేట్ ఏ ఓ హన్మంతరావుకు అన్ని వివరాలు తెలుపాలని కలెక్టర్ సూచించారు. ఈయన వెంట జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఐ డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరికేల అశోక్, మెట్ పల్లి కళాశాల "చరిత్ర " సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ టి. దేవన్న తదితరులు ఉన్నారు.

## సింగిల్ విండో సొసైటీ కోసం వల్లంపట్ల గ్రామస్తుల ధర్నా

ప్రభాతవార్త , ఇల్లంతకుంట:

మండలములోని వల్లంపట్ల గ్రామములో సింగిల్ విండో సొసైటీ ఏర్పాటు చేయాలని శుక్రవారం గ్రామస్తులు ధర్నా చేశారు . మండలంలో ని కందికట్కూరు ,పెద్దలింగాపూర్ గ్రామాల్లో నూతన సొసైట్ లను ఏర్పాటు చేస్తారనే సమాచారం అందుకున్న గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. వల్లంపట్ల అన్ని రకాలుగా చాలా పెద్ద గ్రామమని , వ్యవసాయ పరంగా కూడా అన్ని గ్రామాల కంటే ముందున్నట్లు తెలిపారు . జనాభా ,విస్తీర్ణం పరంగా మిగతా గ్రామాల కంటే చాలా పెద్ద గ్రామమని వీటన్నిటి దృష్టిలో పెట్టుకొని సొసైటీ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు . సొసైటీకి కావలసిన స్థలం కూడా కేటాయించడానికి గ్రామస్తులు సిద్ధంగా ఉన్నట్లు ధర్నాలో పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కట్ట సుధాకర్ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్ , మాజీ సర్పంచులు కట్ట గురువారెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ , కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి విజయ్ , మల్లారెడ్డి , కరుణాకర్ రెడ్డి , నర్సింహారెడ్డి , రవి , పర్శరాం ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు .



# మెట్‌పల్లి వార్త

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



పట్టణ పరిధిలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. మున్సిపల్ పరిధిలో గల రేగుంట నర్సరీలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..నర్సరీ లో 50 పండ్ల, పూల మొక్కలను నాటడం జరిగిందని, నర్సరీ విస్తీర్ణం మూడున్నర ఎకరంలో పూల, పండ్ల మొక్కలను పెంచడం జరుగుతుందని తెలిపారు.అలాగే నేషనల్ హైవే డివైడర్ పైన పూల మొక్కలను ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించినారు. మెట్పల్లి మున్సిపాలిటీని పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపినారు .ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, సానిటేషన్ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్ ,నిజాం, అశోక్ ,నరేష్, అనిల్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఎంఈఓ మధు అన్నారు. మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఇబ్రహీంపట్నం పాఠశాలలో శుక్రవారం పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షుడు జే అశోక్ మాట్లాడుతూ ఎస్ఎస్ఏ లో పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బంది సమస్యలను మానవత దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వరరావు జడ్పిహెచ్ఎస్ ఇబ్రహీంపట్నం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏం రాజన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిన్నయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ జి జనార్దన్, జిల్లా కార్యదర్శి ఈ శ్రీధర్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీలు కే వెంకటేశం, సిహెచ్ రాజేష్, వి అనిల్, కే రాజ్ కుమార్, జి విశాల్, కే నరేష్ , మండల అసోసియేట్ అధ్యక్షుడు శివ కళ్యాణ్, మండల సెక్రెటరీ పి లింగయ్య, మండల మహిళా కార్యదర్శి యాస్మిన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి అంద చేసిన జువ్వాడి

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని జగ్గసాగర్ గ్రామానికి చెందిన సాన్విక అనారోగ్యానికి గురికాగా..ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా వైద్య చికిత్స కోసం రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం బాధిత కుటుంబీకుల కు అందచేశారు. ఎల్ వో సి మంజూరుకు సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పిడుగు తిరుపతిరెడ్డి, అల్వాల నర్సయ్య, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పులే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. కళాశాల విద్యార్థినులకు లెక్చరర్ల ఆధ్వర్యంలో సాయంకాల అల్పాహార పంపిణీ కార్యక్రమంని జిల్లా ఇంటర్ విధ్యాధికారి (డి ఐ ఈ ఓ) వై.శ్రీనివాస్ , మున్సిపల్ కమీషనర్ లావణ్య ప్రారంభించారు . కళాశాల ప్రిన్సిపాల్ డి.వనజా మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచి కళాశాలలో అధిక సమయం కేటాయించి స్టడీ అవర్స్ ప్రతిరోజు ఒక గంట ఎక్కువగా కళాశాలలోనే ఉండి చదవాలని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులందరు కలిసి పరీక్షల వరకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి కళాశాలకు గొప్ప పేరు తేవాలని తెలిపారు. మహిళాధ్యాపకులకు కళాశాల తరపున సన్మానించడం జరిగింది, కళాశాల అధ్యాపకులు సీతారాము, మురళీ, సయ్యద్ జబీ, ప్రవీన్ కుమార్,శ్రీనివాస్, గంగరాజు,కె.సునీతా, ధ.సునీత,అఫ్రోజ, అనితా, భుపాల్, ఆఫీస్ స్టాఫ్ స్వప్న, రహీమ్, ప్రకాశ్, సౌజన్య పాల్గొన్నారు




## సావిత్రి బాయి పూలే
# ఆశయ సాధనకు కృషి
### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయి చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని తెలిపారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అయోడిన్ లోపంపై కలిగే అనర్ధాలపై శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్నిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో కళాజాత బృందం చే సదస్సు నిర్వహించారు. అయోడిన్ లోపం మూలంగా యుక్తవయస్సు మహిళలు, పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని ప్రదర్శన ద్వారా వివరించారు. అందుకు నివారణగా గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ కలిగి ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, కూరగాయలు, పాలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. తద్వారా అయోడిన్ లోపాన్ని నివారించవచ్చును అన్నారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత, రాయల ఓంకార్ కళాజాత బృందం లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి,జనవరి 3,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సావనపెల్లి బాలయ్య ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి మహిళల హక్కుల కోసం కృషిచేసిన పోరాటశాలి అని పేర్కొన్నారు.ఆడబిడ్డల విద్య కై అక్షర సమరం చేసిన చదువుల తల్లిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల ఉపాధ్యక్షుడు పసుల దుర్గయ్య,సీనియర్ నాయకుడు మునిగే శంకర్, అక్కెన పెల్లి కృష్ణ భగవాన్,మల్లరపు రవి,కుర్మ రాజయ్య,నలువలా పూర్ణ చందర్,మూలిగే సురేష్,మల్యాల లచ్చున్న,ఎడ్ల అరుణ్ కుమార్,గజ్జెల శశి,చిట్యాల హరీష్ ,సగ్గుపటి నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట 132 కె. వి. సబ్ స్టేషన్ లో మరమ్మతులు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండల కేంద్రంలోని 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో అంతర్గత పనులు మరమ్మత్తులు ఉన్నందున శనివారం ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని ఏ ఈ నగేష్ తెలిపారు . ఇల్లంతకుంట 132 కె. వి. సబ్ స్టేషన్ పరిధిలోని 33 కె.వి. సబ్‌స్టేషన్ల క్రింద ఉన్న అన్ని గ్రామాలు అనగా ఇల్లంతకుంట, సోమవారంపేట, అనంతగిరి, పెద్దలింగాపురం, చీర్లవంచ, రాంచంద్రపూర్, రహీంఖాన్ పేట , కందికట్కూర్ సబ్‌స్టేషన్ల క్రింది అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయా గ్రామస్తులు విషయాన్ని గ్రహించాలని ఆయన కోరారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయుని రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి సల్పిన సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు శాస్త్ర బోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతి పర్ష హనుమాన్లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల కోసం చేసిన సేవలను ముఖ్యంగా మహిళలకు విద్యను నేర్పడంలో ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రతి ఒక్కరూ విజన్ అభ్యసిస్తున్నారంటే ఆమె చేసిన సాహసమేనని, సావిత్రిబాయి పూలెను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు మహాత్మ జ్యోతిభ సావిత్రిబాయి పూలే విగ్రహాలు సావిత్రిబాయి పూలే విగ్రహాలు లేవని కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి ఇప్పటికైనా జిల్లా కేంద్రంలో విగ్రహాల ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, ఉపాధ్యక్షులు ముచ్చ ఆనందం, పిట్ల నరసయ్య, నాయకులు పిట్ల నరసయ్య, జజ్జరిరమేష్, శివంది దేవయ్య, పెరిమెల్లి రమేష్, పాల్వంచ సంతోష్, పాల్వంచ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

తంగళ్ళపల్లి,జనవరి 3,ప్రభాతవార్త:





తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పులే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులకు ప్రతిభా పాటవాలు నిర్వహించి,సావిత్రిబాయి పూలే చరిత్రను విద్యార్థులకు వివరించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గుగ్గిళ్ళ శ్రీణిక,విహన్,రిషిత,శ్రీ విద్యా లకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్,ప్రశాంతి,వివో రేణుకా,పంచాయితీ కార్యదర్శి సమీర్, అంగన్వాడీ ప్రభమ్మ,కవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మహాత్మ సావిత్రిబాయి పూలే





జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా మున్సిపల్ ఛైర్ పర్సన్ జిందం కళ , న్యాలకొండ అరుణ, మహాత్మా సావిత్రిబాయి పూలే గారికి ఘన నివాళులర్పించారు.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా మాట్లాడుతూ మహాత్మ సావిత్రిబాయి పూలే మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి సమసమాజ నిర్మాణం మహిళా విద్య వల్ల సహకారం అవుతుందని విశ్వసించి ఆనాడు మహిళలు ధైర్యంగా మాట్లాడలేని విద్య కోసం బయటకు రాలేని పరిస్థితులలో మహిళల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను నెలకొల్పి మహిళా విద్య అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు . సామాజిక అంశాల పట్ల అందర్నీ చైతన్య పరుస్తూ మహిళలను విద్యావంతులగా తీర్చిదిద్దిన జ్ఞాన జ్యోతి భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపద్యాయురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిందం చక్రపాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలు పట్టణంలోని అంబేద్కర్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు పొలాస మల్లేశం, మహిళ ఉపాధ్యాయులు మంజుల,రమాదేవి, జ్యోతి,గంగా భవాని,రవీందర్,సత్యనారాయణ, రవికుమార్, భానుచందర్, ఐలయ్య పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**మానకొండూర్, ప్రభాతవార్త:** దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన శ్రీమతి సావిత్రి బాయి పూలే అని వారి సేవలను టౌన్ ఉపాధ్యక్షురాలు బండి శరణ్య కొనియాడారు. శుక్రవారం కరీంనగర్ లోని ఒక ప్రైవేటు పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు యువజన కాంగ్రెస్ కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షురాలు బండి శరణ్య ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులకు శాలువా తో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా శరణ్య మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరుస్తూ, మనువు పెట్టిన ఆంక్షలన్నీ నిజం కాదు, వాటిని ఇప్పుడు పాటించవలసిన అవసరం లేదు, రండి చదువుకోండి అని ప్రచారం చేస్తూ బాలికలను బడికి తీసుకొని వచ్చేవారు అని అన్నారు. 1846 నుండి 1876 వరకు పూలే జంట యాభైకి పైగా పాఠశాలలను శూద్రులు, అతి శూద్రులు, బాలికల కోసం స్థాపించారు. వీరి కృషి ప్రభుత్వాన్ని, ఇతర సంస్కర్తలను కదిలించి అనేక పాఠశాలల స్థాపనకు దారి తీసింది. వీటితో పాటు జ్యోతిరావ్ నిర్వహించిన రైతాంగ, కార్మిక హక్కుల పోరాటాలలో,ˇసత్య శోధక్ సమాజ్ నిర్వహణలో క్రియాశీల పాత్రను పోషించిందన్నారు.1890లో పూలే మర ణం తర్వాత దుఃఖాన్ని



దిగమింగుకొని అతని సామాజిక చైతన్య ఆశయ సాధన కార్యక్రమాలను కొనసాగించారు. 1896లో మహారాష్ట్రలో కరువు వచ్చినప్పుడు ప్రభుత్వం ద్వారా సహాయ కార్యక్రమాలు జరిగేందుకు కృషి చేసారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి శ్రీకాంత్, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరవింద్ తొర్తి, కరీంనగర్ మండల ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, మానకొండూర్ మండల ఉపాధ్యక్షు లు ముక్కెర సతీష్,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాక్షరతతోనే మహిళా సాధికారత

### సావిత్రీబాయి పూలే ఫోరాటం స్ఫూర్తిదాయకం :ఎమ్మెల్యే



**మానకొండూర్,ప్రభాతవార్త:** సాక్షరత తోనే మహిళా సాధికారత సాధ్యపడు తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి ఫూలే జయంతి సందర్భంగా శుక్రవారం మహనీయురాలుకు ఘనంగా నివాళలర్పిస్తూ పత్రికా ప్రకటన ద్వారా జారీ చేశారు. చదువు వల్లనే మహిళల సాధికరత సాధ్యపడుతుం దని సావిత్రీబాయి ఫూలే బలంగా విశ్వసించారని, అందుకే ఆమె మహిళలకు విద్యనందించేందుకు నిరంతరం పాటుపడ్డారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రపుటల్లో నిలిచిపోయిన సావిత్రీబాయి ఫూలే తనకున్న శక్తిసామర్థ్యాలతో సమాజంలో చారిత్రాత్మకమైన మార్పులకు పునాది వేశారని కొనియాడారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించడమే కాకుండా అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని, లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒక వైపు సావిత్రీబాయి, ఆరో వైపు ఆమె భర్త జ్యోతీరావు ఫూలే దేశానికి ఎనలేని సేవలందించారని, వారి త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే కొనియాడారు. సావిత్రీబాయి ఆశయాలను సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహిళల సాధికారతకు పెద్దపీట వేయటంతో పాటు, మహిళలను అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించే నైపుణ్యాల వృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగాలకు గుర్తింపుగా ఏటా సావిత్రిబాయి పూలే జయంతిని ఖిమహిళా ఉపాధ్యాయ దినోత్సవంఖిగా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండ మహిళా ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు పాల్గొని కేక్ కట్ చేశారు. జివిఆర్ తో పాటు బిఆర్ఎస్ నేతలు అడప శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండింటి శ్యామ్సన్, బోడ రాజశేఖర్, పిట్టల శ్రీనివాస్, అంతగిరి ప్రశాంత్, శ్రీనివాస్, సతీష్, నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి




**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాంˇశాలలో శుక్రవారం మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసే నివాళులు అర్పించారు. భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని కొనియాడారు.కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని తెలిపారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. మహిళ సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమ కారిణి అని అన్నారు.తనను అందరూ ఆదర్శవంతంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి జయంతిని "మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" గా ప్రకటించడం పై ఉపాధ్యాయులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాతవాహనలో సావిత్రి బాయి జయంతి వేడుకలు




**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ జాఫర్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాఫర్ మాట్లాడుతూ సమాజంలో విద్య చాలా గొప్పదని అందరికీ విద్య అందించాలని మహోన్నత ఆశయంతోసావిత్రి బాయి ముందుకు వచ్చి సామాజిక సేవతో ఎంతో మందికి విద్యను అందించారని ఆమె సేవలను స్మరించు కోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మహిళల పాత్ర ఎంతో ఉందని మహిళలు చదువుకుంటే దేశము ఎంతో ముందుకు వెళ్తుందన్నారు.స్త్రీల విద్య కొరకు 19వ శతాబ్దంలో ఎక్కువగా కృషి చేసినటువంటి మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు.ఆమె మహిళా అభ్యున్నతికి ఎంతో పాటు పడ్డారని పాఠశాలలు తెరిచారని,స్త్రీల కొరకు తన జీవితం త్యాగం చేశారని అలాంటి గొప్ప వ్యక్తులను నేటి సమాజం ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. ఆచార్య సుజాత మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా ఆడవాళ్ళ కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయురాలుగా పనిచేసిన మొదటి వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. వితంతువులకు అందరికీ విద్యతో సమాజాన్ని మేలుకొల్పాలని ప్రయత్నించిన మొట్టమొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని మహిళా అభివృద్ధి, విద్య కోసము తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ జయంతి, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా హరికాంత్ , డాక్టర్ తిరుపతి డాక్టర్ విజయకుమార్, విజయ ప్రకాష్ లు ఇతర విభాగాల అధిపతులు, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అచీవర్స్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవ ర్స్ ఆక్టివ్ పాఠశాలలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను అచీవర్స్ పాఠశాల,లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.వెంకటేశ్వర్లు ,ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి లతో పాటు ముఖ్య అతిధులు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ,ఇంజనీరింగ్ కోల అన్నారెడ్డి, శ్రీనివాస్ గాంధీ, పూలాల శ్యాం లు సంయుక్తంగా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తాడిత పీడిత వర్గాలకు, అట్టడుగు కులాల అభ్యున్నతికి, సమాజ శ్రేయస్సుకు ఎంతో కృషి చేసిందని తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక గొప్ప సంఘసంస్కర్త అని సమాజంలో నెలకొన్న దురాచారాలను రూపుమాపడానికి ఎంతో కృషి చేసిందని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయినీలను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశంలోనే ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రి బాయి



**చిగురుమామిడి, ప్రభాత వార్త :** సావిత్రి బాయి పులే పుట్టినరోజు వేడుకలను చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజిక సేవకుడు యువప్రతిభ యూత్ అధ్యక్షులు గ్రామానికి చెందిన సుధగోని శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు గొప్ప స్థాయిలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దానికి కారణం విద్య అని, ఆ విద్యకు ఏ ఆడపిల్ల కూడా దూరం అవ్వకూడదు అని, ఎవరైనా పేద ఆడపిల్లలు ఆర్థిక పరిస్థితి వల్ల చదువు దూరం అయ్యే పరిస్థితి ఉంటే తనకు తోచిన సహాయం చేసి వాళ్ళు చదువుకోడానికి కొంత అయినా తోచినంత లో సహకారం అందిస్తాను అని శ్రీనివాస్ తెలిపారు. మరో ముఖ్య అతిధి వీరన్న యాదవ్ మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృధి, వారి హక్కుల కోసం పోరాడిన మొట్ట మొదటి మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పులే అని, తన భర్త జ్యోతిభాపులే గారిని ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించటానికి ఎంతో కృషి చేసారు అని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సావిత్రి భాయ్ గారి జన్మదినం ఎంతో పర్వదినం అని కొనియాడుతూ, ఆ రోజుల్లో స్త్రీలు కేవలం ఇంటి పనికే పరిమితం అయితే సావిత్రి బాయి తల్లి ముందడుగు వేసి చదువుని తనతో పాటు తోటి మహిళలకు విద్యదానం చేసి ఈ భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా నిలిచారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు అందరూ అన్ని రంగాలలో రాణించాలి అని కోరారు. అంతటి మహిళా మూర్తి ప్లేగు వ్యాధితో బాధపడుతున్న ఎన్నో కుటుంబాలకు సేవచేస్తూనే మరణించింది అని, అంతటి మహానుభావులు అయిన పులే దంపతుల విగ్రహాలు ఉల్లంపల్లి గ్రామం లో నెలకొల్పటం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అని తిరుపతి రెడ్డి అన్నారు. సావిత్రి భాయి పులే గారి జీవితం సమాజ సేవలో ప్రతి ఒక్కరి బాధ్యత ని గుర్తు చేస్తుంది అని ఉల్లంపల్లి యువకులు తెలిపారు. ఈ సందర్భంగా సావిత్రి భాయ్ పులే గారికి పుట్టినరోజు వేడుకలలో సుధగోని శ్రీనివాస్, కంది తిరుపతి రెడ్డి, వీరన్న యాదవ్, ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కానవేని శివకుమార్, గంపల శ్రీనివాస్, సుధగోని దినేష్, నాంపల్లి తిరుపతి, సుధగోని రాజు, స్కూల్ హెడ్ మాస్టర్ సాదిక్ మసారత్ అలీ, ఉపాధ్యాయులు లావుద్య కాళిదాసు, శ్రీమతి రచల్ ఇలియాస్, కరుణాకర్, లింగాల రాజు, అంగన్వాడీ టీచర్స్ నర్సింగోజు పద్మ, కోల శారద, బుర్ర శ్రీలత, కొత్తపల్లి సంధ్య, కొత్తపల్లి సుజాత, కానవేని మల్లయ్య, కొత్త తిరుపతి, కొత్తపల్లి వినోద్, నర్సింగోజు విజయ్, కానవేని ఒదయ్య, జేరిపోతుల రాజు, విద్యార్ధి విద్యార్థినిలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

## సావిత్రిబాయి త్యాగాలు మరువలేనివి

## కలెక్టర్ పమేలా సత్పతి

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**కరీంనగర్,ప్రభాతవార్త:** విద్యతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మి, దేశంలో బాలికలకు పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సావిత్రీబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి (స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ఇన్ చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అజ్ఞానమే మన శత్రువు అని విద్యావంతులుగా మారి ఆ శత్రువును తుద ముట్టించాలన్నారు. పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజుల్లోనే స్త్రీలను చైతన్యపరిచి కుల వ్యవస్థ, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ఆమె చేసిన పోరాటం, త్యాగాలతోనే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వివరించారు. అనంతరం డీఈవో జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## శుక్రవారం సభ



**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండలం పొలంపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సభలో విలేజ్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ షుగర్ బోర్డు గురించి వివరించి చెప్పినారు. అలాగే ఆరోగ్యకరమైన భోజనం చేయాలి మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా మానసిక సమస్యలు వచ్చిన 14416 ఈ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయాలని, మీ మానసిక సమస్యలు ఏమైనా ఉన్నా మీకు హెల్ప్ చేయగలుగుతారని తెలిపారు. అంతేకానీ ఎలాంటి అగత్యాలకు లోను కావద్దు అని సలహా ఇచ్చారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మా మాట్లాడుతూ ఆకుకూరలు ఎక్కువ తీసుకోవాలి ఐరన్ లేకపోతే ఆడవాళ్లకు బాగా సమస్యలు వస్తాయి మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా మా అంగన్వాడీ టీచర్లను అడిగి సాల్వ్ చేసుకోవాలని, ఆరోగ్యం కాపాడుకోండి అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఇంచార్జి హెచ్ఎం జగదీశ్వర చారి, ఎంపీపపీఎస్ హెచ్ఎం ఎం రవీందర్ రెడ్డి, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన గడ్డం నాగరాజు



**మానకొండూర్, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాజన్న సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును శుక్రవారం తననివాసంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, డాక్టర్, గడ్డం మానస మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** స్త్రీలు విద్యకు ఆరాధ్య దైవం,ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన గొప్ప మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ప్రారంభానికి ముందు ఆయన ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో విశిష్ట గుర్తింపు పొందిన ఒక గొప్ప మహిళ నేతని అని తెలిపారు. నేడు ప్రపంచ స్థాయిలో భారతదేశ వనితలు రాణిస్తున్న దానికి ప్రధాన కారణం సావిత్రిబాయి పూలే అని తెలిపారు. కేవలం విద్యా రంగంలోనే కాకుండా తనదైన శైలిలో వివిధ రచనల ద్వారా, కవితల ద్వారా ప్రపంచం దృష్టి మళ్లింప చేసి స్త్రీ జాతిని జాగృతం చేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి అని కొనియాడారు. పూలే భారత దేశంలో మహిళా ఉపాధ్యాయురాలిగా విశిష్ట సేవను అందించి చరగని ముద్ర వేసుకున్నటువంటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వారి అభ్యున్నతికై స్త్రీ జాతిని మేలుకొలపడానికై తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా గొప్ప సేవలను అందించినటువంటి మహిళ సావిత్రిబాయి పూలే వారు తన జీవిత సహచారి ఆయన జ్యోతిరావు పూలేతో కలిసి వివిధ గ్రామాలలో పర్యటించి మహిళలను జాగృతం చేయడమే కాకుండా స్త్రీ విద్య కోరకు కృషిచేసి పలు పాఠశాలలను స్థాపించి ప్రత్యేకత చాటుకున్నదని చెప్పారు. సావిత్రిబాయి పూలే గారి జయంతి స్త్రీ జాతికి గొప్ప వండుగని మరియు సావిత్రిబాయి పూలే యొక్క ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేసి ఘన నివాళి అర్పించాలని కోరారు. జయంతోత్సవాలలో భాగంగా పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి సావిత్రిబాయి ఒక మైలురాయి, జీవిత కథ కావాలి అందరికీ ఒక మలువు నాటికలు చాలా ఆలోచింపచేసాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024లో ప్రతిభ చాటిన విద్యార్థులు



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రం లోని ఎల్ యం డి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీ ఎం కప్ 2024 లో తమ ప్రతిభ చాటారు. డిసెంబర్ 7 నుండి ఈనెల రెండు వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వివిధ క్రీడాంశాలలో మంచి ప్రతిభను కనబరిచి బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిడి బన్సీలాల్ విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి ముంతాజ్ ఫాతిమా భాస్కర్ రెడ్డి అశోక్ రవి, సుశీల విజయ దేవి సంపత్ కుమార్ లచ్చమ్మ రాజేశ్వరి పాల్గొన్నారు

## కలెక్టర్‌ను కలిసిన అధికారులు, ఉద్యోగులు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతిని వివిధ శాఖల ఉద్యోగుల సంఘం నాయకులు, అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నోట్ బుక్ లు, పెన్నులు కలెక్టర్ కి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్.. టీఎన్జీవో యూనియన్, క్లాస్ ఫోర్త్ యూనియన్, మైనారిటీ వెల్ఫేర్ శాఖ, రిటైర్డ్ ఫారెస్ట్ యూనియన్ల నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. డీఈఓ ఆఫీస్ కార్యాలయ సిబ్బంది, జిల్లాలోని తహసీల్దార్లు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులు, ట్రెజరీ కార్యాలయ ఉద్యోగులు, సివిల్ సప్లై శాఖ, వెటర్నరీ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులు, తదితరులు నోట్ బుక్ లు, పెన్నులు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమాచార,ప్రజా సంబంధాలశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎం. మధుసూదనా చారి పాల్గొని మాట్లాడుతూ.. దేశంలోనే సావిత్రి భాయి పూలే ప్రథమ ఉపాధ్యాయురాలని వారి సేవలను కొనియాడారు. మహిళల చదువు కొరకు ఎంతో కృషి చేశారని ప్రతి మహిళ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ముందుగా సావిత్రిబా పూలే యొక్క చిత్రపటానికి మాలలతో నివాళులర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాలకు శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ చైర్మన్



**మానకొండూర్, ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేల సత్ప్రత్తిని మానకొం దూరు మార్కె ట్ చైర్మన్ మ్రి ఒడెలు మర్యాదపూ ర్వకంగా కలిసిపూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శుక్రవారం హైదరాబాదులో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి తస్మాత్ జాగ్రత్త..

## ఎసిపి శ్రీనివాస్‌జీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఈ మధ్య కాలంలో విద్యావంతులు, కంప్యూటర్ డిజిటల్ రంగంలో అపార అనుభవం ఉన్నవారు సైతం ఆ నేరగాళ్ల భారినపడి నిత్యం ఎక్కడో ఒకచోట మోసపోతున్నారని, హుజురాబాద్ డివిజన్ పరిధిలోని పలు మండలాలల్లో ఇప్పటికే పలు కేసులు నమోదై ఉన్నాయని, రేపు రానున్న రోజుల్లో సైబర్ నేరగాళ్లు మరో కొత్త రూపంలో మీపై వల విసిరి మీ బ్యాంకు ఖాతాల్లో మీ పొదుపును అపహరించే అవకాశాలు మెండుగా ఉన్నాయని, తెలియని ఫోన్ నుండి కాల్ గానీ, మెసేజ్ గానీ వస్తే స్పందించవల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హుజురాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ శుక్రవారం ప్రజలకు సూచించారు. మండలాలలో, గ్రామాలలో గతంలో కొట్టుకొనుడు, తిట్టుకోనుడు ఇతరత్ర దాడులు లాంటి సంఘటనలు జరిగేవని, అలాంటిది శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోవడంతో, సూనయాసంగా జీవితం గడిపే మోసగాళ్ల సంఖ్య పెరిగి, డిజిటల్ మోసాలకు పాల్పడుతున్నారని శ్రీనివాస్‌జీ ఆందోళన వ్యక్తం చేసారు. సైబర్ నేరగాళ్లు అనేక కొత్త కోణాలలో మోసాలకు పాల్పడుతున్నారని, రైతులకు రైతుబంధు, రుణమాఫీ, విద్యుత్ బిల్లులు, డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఒటిపి పేరుతో ఆధార్ నెంబర్లు, పాన్ కార్డు నెంబర్లు, ఒటిపి నెంబర్లు అడుగుతున్నారని, ఎలాంటి సమాచారం ఎవరికి అందించరాదని ఎసిపి శ్రీనివాస్‌జీ అన్నారు. ఇంటర్, డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్ ఉన్నత చదువులు చదివిన విద్యార్థులను టార్గెట్ చేస్తూ, తక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుబడులు పెడితే, అతి తక్కువ సమయంలో రెండింతలు, మూడింతలు అధిక డబ్బు మీచేతికి డబ్బు అందివస్తుందని తప్పుడు సమాచారంతో లింక్ మెసేజ్‌లు పెట్టడంతో, వాటిని ఓపెన్ చేసిన యువత ప్రేరాశకులోనై రెండు వేలతో మొదలైన పెట్టుబడి, రెండు లక్షల దాక వెళ్తుందని, చివరికి మోసపోయామని గుర్తించిన యువత క్షణికావేశాలకు గురై ప్రాణాలు తీసుకుంటున్నారని ఎసిపి శ్రీనివాస్‌జీ ఆవేదన వ్యక్తం చేసారు. ముక్కు, ముఖం తెలియని వ్యక్తులు గుడ్ మార్నింగ్, గుడ్ ఈవినింగ్, గుడ్ నైట్ ల పేరుతో విషేష్ మెసేజ్‌లు పెడుతూ, సైబర్ దిశగా మన పర్సనల్ డాటాను వారు లాగేసుకుంటున్నారని, అలాంటి మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. యువతను పక్కదారి పట్టించేందుకు ప్రేమ పేరిట ప్రేరేపించే మెసేజ్‌లు పెట్టి, కొద్ది రోజులు స్నేహం చేసి, ఆ వెంటనే బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూ, డబ్బు కాజేసే పొకడలకు సైబర్ నేరగాళ్లు శ్రీకారం చుడుతున్నారని, ఈ లవ్ అఫేర్స్ పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని యువతకు ఎసిపి శ్రీనివాస్‌జీ విజ్ఞప్తి చేసారు. మరికొన్ని సందర్భాలలో స్థిర, చరస్తులు, ఇతరత్ర ఎలక్ట్రిక్ వస్తువులు, కార్లు 30 లక్షల విలువ ఉంటుంది. అత్యవసరంగా 5లక్షలకే ఇవ్వడం జరుగుతుందని, మోసపూరిత మెసేజ్‌లతో కూడిన ప్రకటనలకు మోసపోవద్దని ఎసిపి శ్రీనివాస్‌జీ యువతను

హెచ్చరించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో ముఖ్యంగా రూరల్ ఏరియాలో విద్యావంతులు, యువకులు మోసపూరిత

మెసేజ్‌లకు వెంటనే స్పందిస్తూ, తప్పుడు మార్గాల్లో అడుగులు వేస్తున్నారని, ముఖ్యంగా విద్యావంతులు, యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, 2025 సంవత్సరం సైబర్ నేరగాళ్లకు డివిజన్‌లో అడ్డుకట్ట వేయాలని అక్రమార్కులను గుర్తించి, చట్టానికి అప్పగించేవిధంగా అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని, ఎవరి మోసాలకు బలికాకుండా ఎవరికి వారే ప్రతినిత్యం అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ సిహెచ్ శ్రీనివాస్‌జీ ప్రజలను అప్రమత్తం చేసారు.

# చదువుల తల్లి సావిత్రిబాయిపూలే 194వ జయంతి వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

మహాత్మ జ్యోతిరావుపూలే సతీమణి చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జన్మదినం సందర్భంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట కమలాపూర్ మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హుజురాబాద్‌లో



మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 194వ జయంతి ఉత్సవ వేడుకలు జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, మానవ వికాస ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంటలోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంకూస్ నిర్వహించగా, జమ్మికుంట పట్టణంలో ఎన్‌టిఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, అక్షరాస్యత కోసం సమరశంఖరావం పూరించిన సావిత్రిబాయిపూలే ఎన్నో అవమానాలను



ఓర్చుకుని, తాడిత, పీడిత ప్రజల బ్రతుకుల్లో అక్షర వెలుగులు నింపిన మహాతల్లి అని ఆమెను కొనియాడారు. ఆనాటి కాలంలో వివక్షతకు గురైన నిమ్మజాతి ప్రజలకు అండగా నిలిచి, స్త్రీలు విద్యావంతులైతేనే ఆ కుంటుబం, సమాజం బాగుపడుతుందని పిలుపునిచ్చిన మహాసామాజిక ఉద్యమ నాయకురాలని అన్నారు. స్త్రీలు చదువుకోవడానికి ముందుకు రాకపోతే, సావిత్రిబాయిపూలే వారి ఇండ్ల వద్దకు వెళ్లి, వారిలో చైతన్యం నూరిపోసి, అక్షర జ్ఞానానికి శ్రీకారం చుట్టారని వారు అన్నారు. సావిత్రిబాయిపూలే జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమెన్స్ డేగా సెలవు ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వక్తలు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కన్వీనర్ తిప్పారపు సంపత్, రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ సిఐ జి తిరుమల్‌గౌడ్, పల్కల ఈశ్వర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, యండి ఖలీద్ హుస్సేన్ కొలిపాక శంకర్, సొల్లు బాబు, శ్రీనివాస్, జనార్దన్, చల్లూరి రాహుల్, మిడిదొడ్డి రాజు, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, కొంకటి స్వామి, మొలుగూరి ప్రభాకర్, కల్వల మల్లయ్య, మారపెల్లి శ్రీనివాస్, యండి రఫీక్, రమేష్‌లతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయునీ, ఉపాద్యాయులు, వందలాది మంది సామాజిక కార్యకర్తలు ఈ ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు.

# సరైన పారిశుధ్య నిర్వహణను నిర్ధారించడానికి కార్యదర్శులను ఆదేశించిన ఎంపిడిఓ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య నిర్వహణను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గుండే బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులను బహుళార్థసాధక కార్మికులు ప్రతిరోజూ రోడ్లను శుభ్రపరిచేలా చూడాలని, డ్రైనేజీ వ్యవస్థల్లో చెత్తాచెదారం తొలగించేలా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో విఫలమైన కార్యదర్శులు, బహుళ ప్రయోజన కార్మికులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏయే వార్డులను శుభ్రం చేశారో, ఏయే పనులు చేశారో సహా రోజూ చేసే పారిశుధ్య పనులు, ఫొటోలు, వివరాలతో కూడిన వాట్సాప్ సందేశాలు పంపాలని కార్యదర్శులను బాబు ఆదేశించారు



# హుజూరాబాద్ వార్త

# పున్నం సరళ చూపు సజీవం

## నేత్ర దానంతో ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



పున్నం సరళ చూపు సజీవం.... నేత్రదానం చేసి ఇద్దరి అందుల జీవితాల్లో వెలుగులు నింపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జమ్మికుంట పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన పున్నం సరళ (62) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. యోగా మిత్రుడు చిటికేసి శివానందయ్య సమాచారం మేరకు ఉప్పుల మహేందర్ రెడ్డి, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కల్వల దీప్తి కిషన్ రెడ్డి, యోగ గురువు నరహరి, నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌విపి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్.వి ప్రసాద్ ఐ బ్యాంకు కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త పున్నం రామ్ రెడ్డి, కూతురు మంద పద్మ అల్లుడు ప్రవీణ్ రెడ్డి, కుమారుడు అనిల్ కుమార్, సహకరించిన ఉప్పుల మహేందర్ రెడ్డి, వంగల రమేష్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్, చిటికేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్, కల్వల దీప్తి కిషన్ రెడ్డి బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమోళి, బంధు మిత్రులు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు భద్రతా నియమాలతో ప్రమాదాల నివారణ

-- ఎంవిఐ కంచి వేణు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని హుజురాబాద్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని పరకాల క్రాస్ రోడ్డు వద్ద నేషనల్ లారీ డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవిఐ కంచి వేణు మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందనే విషయాన్ని గుర్తుపెట్టుకొని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం ప్రాణాపాయమని, మద్యం తాగి వాహనం నడపవద్దని డ్రైవర్లకు వివరించారు. ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఓవర్ స్పీడ్ వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్ గౌడ్, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ప్రత్యేక కార్యాచరణను ఆవిష్కరించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పిల్లలకు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు ప్రతి రోజూ నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం సబ్జెక్ట్‌ల్లోని పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహించాలని, ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్ట్



ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్ తదితరులున్నారు.

# నిషేధాజ్ఞల కొనసాగింపు

**- రామగుండం సిపి ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో
(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.
రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజే సౌండ్స్ పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియు లు పాల్ప డుతున్న ఆగడా లపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అలాగే చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్



వినియోగంపై నిషేధాజ్ఞలను జనవరి 01, 2025 నుంచి ఫిబ్రవరి 01, 2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలపరిమితి మరింత పొడగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం

**- మతోన్మాదం-రాజ్యాంగ హక్కుల పరిరక్షణపై సెమినార్**


గోదావరిఖని, ప్రభాతవార్త.



భారత ప్రజా తంత్ర యువజన సమాక్య (డివైఎఫ్) రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం గోదావరిఖని గౌతమీ నగర్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యింది. డివైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మతోన్మాదం-రాజ్యాంగ హక్కుల పరిరక్షణ అంశంపై సెమినార్ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ మాట్లాడారు. రానున్న రోజుల్లో దేశంలోని యువత అంతా కూడా ఐక్యంగా బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించి రాజ్యాంగాన్ని పరిరక్షించడమే బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తక్షణహే బర్త్ రఫ్ చేయాలని, అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి, శివ వర్మ, మల్ల మహేష్, జగన్, జిల్లా కార్యదర్శి సాగర్, నాయకులు శ్రావణి, రమేష్, టీకానంద్, మహేష్, ప్రవీణ్, మహేష్, సాంబమూర్తి, రాజ్‌కుమార్, శివ శంకర్, శివ కుమార్, శంకర్, కృష్ణ కుమార్, సూర్య తదితరులున్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త:
పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావును జూలపల్లి మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశం, మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే నివాసం శివపల్లి లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వెంట జెట్టి సతీష్,నాయకులు ఉన్నారు.



# జూలపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. సనత్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి ఎస్సైగా సిహెచ్. సనత్ కుమార్ నూత నంగా బాధ్యతలను స్వీకరించారు.ఈయన గతంలో మంచి ర్యాల్ టౌన్ లో విధులు నిర్వ హించి, జూలపల్లికి బది లీపై వచ్చి,శుక్రవారం రోజున సనత్ కుమార్ నూతనంగా బాధ్యతలను స్వీకరిం చారు.

# సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు  మండలంలోని మల్యాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆదర్శ పాఠశాలలో శనివారం మహిళా ఉపాధ్యా దినోత్సవ సందర్భంగా సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల విద్య పట్ల ఆమె ఎనలేని కృషి చేసిందని అన్నారు ఆమె సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అనుముల బుచ్చయ్య తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది

# పెద్దపల్లి వార్త

# అక్షర జ్ఞానం అందించిన మహనీయురాలు సావిత్రి బాయిపూలే

గోదావరిఖని, ప్రభాతవార్త.




దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహనీయురాలు సావిత్రి బాయిపూలే కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృషవేణి హైస్కూల్‌లో శుక్రవారం సావిత్రి బాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి హాజరై సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆ మహనీయురాలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమని అన ఆనరు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవల చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



చదువుల తల్లి సావిత్రి బాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని సమాజానిక సేవ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖనిలోని తెలంగాణ అంబేద్కర్ భవన్‌లో సావిత్రి బాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మామిడిపల్లి బాపయ్య మాజీ మంత్రి మాతంగి నర్సయ్య తనయ, ప్రముఖ సామాజిక సేవకురాలు మాతంగి సునీతను ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, నాయకులు కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్, ఇరువురాల కిష్టయ్య, శనిగరపు రామస్వామి తదితరులున్నారు.

# తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే

సుల్తానాబాద్ ప్రభాతవార్త:
తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్య కొరకు అశేషంగా కృషిచేసిన ఘనత ఆమెకే దక్కిందని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీలగిరి దివ్యదర్శన్ రావు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం,..సిఐ ప్రకాష్ గౌడ్,

చొప్పదండి. ప్రభాతవార్త

జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ కళాశాలలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ సైన్సు డ్రగ్స్ మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢ నమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి



చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త



పట్టణంలోనిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రాల శ్రీనివాసరెడ్డి యు.వేణు గోపాల్ ల ఆధ్వర్యంలో 2025 సంవత్సర డి.టి.ఎఫ్. గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వైద్యుల రాజిరెడ్డి , అతిథు లుగా కానుగంటి రాజమోళి జిల్లా ఉపాధ్యక్షుడు, సముద్రాల అంజయ్య జిల్లా కార్యదర్శి హాజరైనారు. రాజిరెడ్డి గారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు నెరవేర్చి, కేజీబీవీ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని, ఉద్యోగ భద్రత లేని చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలి కానీ తొలగిస్తామని అనడం భావ్యం కాదు, ఇలా అనడం సరైన పద్ధతి కాదు. ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులు త్వరగా విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డి.ఏ. (డియర్ నెస్ అలవెన్స్,) లను త్వరగా విడుదల చేయాలని , పూర్తి మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల డి.టి.ఎఫ్. నాయకులు ఏం.శ్రీకాంత్, ఎం. శ్రీనివాస్ ,కే. శ్రీధర్ రెడ్డి ,పి.వీరేశం, ఎండి షరీఫ్, కృష్ణ ,సత్యనారాయణ, సమత ,లక్ష్మి తదితరులుపాల్గొన్నారు

## విద్యార్థులకు ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణము లోని మండల మండల వనరుల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల భాష యందు ఇంగ్లీష్ ఒలంపియాడ్ లొకేషన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచం ఒక కు గ్రామంగా మారుతున్న కాలంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ అనేటువంటిది అత్యవసరమైనదని తెలిపారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల నుంచి రుత్విక్ కైరునిస బాలికల ఉన్నత పాఠశాల నుంచి భవ్య శ్రీ కావ్య. మోడల్ స్కూల్ నుంచి గౌతమ్, కేజీబీవీ నుంచి రమ్య మరియు మను శ్రీ మొదటి ద్వితీయ స్థానములకు ఎంపికయ్యారు.వీరు జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీలలో



పాల్గొంటారు. ఈ కార్యక్రమమునకు ఇ. ల్.టీ. సి. కన్వీనర్ శ్రీ సత్య నారాయణ మూర్తి మండలంలోని ఆంగ్లం బోధించు ఉపాధ్యాయులు నర్సయ్య, శివప్రసాద్, శారద మరియు సుధారాణి పాల్గొన్నారు. తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇ. ల్. టీ. సి. వారు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఆంగ్లం ఉపాధ్యాయ్యినీలు శ్రీమతి శారద సుధారాణి లను శాలువాతో సత్కరించారు.

## గంగాధర లో సావిత్రి బాయ్ పూలే" జయంతోత్సవాలు..

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలకేంద్రం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక సంఘ సంస్కర్త బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి చదువుల తల్లి అయిన కీర్తిశేషులు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శ్రీబీళీ గంగాధర పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ నివాళులు అర్పించి, వారి ఆశయాలను సమాజంలోనికి తీసుకెళ్లాలని ప్రతి సంవత్సరము జనవరి మూడవ తేదీని తెలంగాణ ప్రభుత్వము రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీలీ, శ్రీమతి బి. అనిత కుమారి, వీశి. రఘురాం, కట్ట రాజేశ్వర్, శిదీ బాబు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

మల్యాల, ప్రభాతవార్త



చదువుల తల్లి, దళిత బహుజన స్త్రీ జనో ద్ధారణకు మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సమాజంలో అసమానతలమీద అలుపెరుగని పోరాటం చేసి,మహిళ హక్కుల కోసం విశేష కృషిచేసిన సంఘసంస్కర్త మహ నీయురాలు సావిత్రిబాయి పూలే అని, ఈనాడు మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి మూల కారణం సావిత్రిబాయి పూలే అని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల వారుహర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు.. మ్యాక లక్ష్మణ్, మారంపల్లి లక్ష్మణ్, శనిగారపు తిరుపతి, ముప్పారపు రవీందర్, మల్యాల సతీష్ కుమార్, మాడుగుల వెంకటస్వామి, మునుగూరి అజయ్, మల్యాల నారాయణ, మోత్కుల నర్సయ్య, అంజయ్య, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



## తాటిపల్లిలో ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల నిర్వహణ

మల్యాల, ప్రభాతవార్త

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలు వకృత్వ పోటీలను మండలంలోని తాటిపల్లి పాఠశాలలో నిర్వహించారు, ఈ సందర్భంగా వకృత పోటీలలో సాత్విక , లహరి, గ్రీష్మిక ఒలంపియాడ్ పరీక్షలలో హర్షిక వైష్ణవి రఘు లు ప్రతిభ చాటగా వీరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తాటిపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు, కార్యక్రమంలో ఎంఈఓ జయసింహారావు నాగభూషణం శ్రీనివాస్ కాజల్ మల్లయ్య రమేష్ రాజ్ కుమార్ పాల్గొన్నారు

## బాలికల గురుకులంలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు


చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షనీయమని అన్నారు ఈ సందర్భంగా గురుకులంలోని ఉపాధ్యాయ సిబ్బందిని అందరినీ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గురుకుల విద్యార్థిని సావిత్రిబాయి వేషధారణలో ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## ఆనంద్ గిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ

గంగాధర.. ప్రభాత వార్త



కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అయ్యప్పఆలయ ధర్మకర్తలు4వ వార్షికోత్సవపురస్కరించుకొని సహస్ర గాట భిషేకంస్వామి వారికీ అభిషేకం చేయడం శ్రీరామ్ శ్వేత మధుకర్ మా ఇంటి మహాలక్ష్మి చేతుల మీదుగా మహా పడిపూజ గణముగా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు వెంకటేశ్వర శర్మ,చంద్రమోళి గురు స్వామి,రాజేంద్ర నంబూద్రి గురు స్వామి, ( కేరళా) జీకే శ్రీనివాస్ రావు గురు స్వామి, వివేక్ కుమార్ నరేందర్ స్వామి మరియు అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి అల్పాహారం చేసినారు.

# వేములవాడ బిసి సంక్షేమ హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా**
**- ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలోని బిసి సంక్షేమ హాస్టల్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్‌లోని విద్యార్థుల వసతి గదులు, ఆవరణ, పరిసరాలు, స్టోర్ రూం, కిచెన్ గదిని పరిశీలించారు. అనంతరం డిప్లమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను కలిసి మాట్లాడారు. రోజూ మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా అని ఆరా తీశారు. పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి సబ్జెక్ట్‌పై పట్టు సాధించాలని సూచిం చారు. హాస్టల్‌లో ఎందరు విద్యార్థులు ఉంటున్నారో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మినారాయణను అడుగగా, 97 మంది విద్యార్థులు ఉంటున్నారని కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకు వచ్చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,



నిత్యం విద్యార్థులతో ఆయా పాఠ్యాంశాలు చదివిస్తూ రాయించాలని అన్నారు.

## జీవితాన్ని అర్పించిన మహానీయురాలు సావిత్రి బాయి పూలే

వేములవాడ, ప్రభాతవార్త.




అణిచివేత వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించిన మహానీయురాలు సావిత్రి బాయి పూలే ప్రిన్సిపల్ సిహెచ్.శరత్‌కుమార్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులను ప్రిన్సిపల్ ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రి బాయి పూలే పునాది వేశారని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ వి.అంజయ్య, అధ్యాపకులు ఆర్.శేఖర్, వి.జయ భారత్ రెడ్డి, ముత్యాల మహేందర్ రెడ్డి, ఎస్.దేవయ్య, జి.అశోక్, యు.రవీందర్, ఎన్.గోపి, ఇ.మహేందర్, ఎస్.సంతోష్, వి.శ్రీనివాస రావు, లత, మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక తదితరులున్నారు.

## రాజన్న క్షేత్రం... భక్త జన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం శుక్రవారం భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 35వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు 41 రోజుల మండల దీక్షను పూర్తి చేసుకొని మాల ద్వారా అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమలయ యాత్రకు బయలుదేరారు... మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు భక్తులు అయ్యప్ప స్వామి మాలలు ధరించి 41 రోజులు నియమ నిష్ఠలతో భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. స్థానిక మార్కండేయ ఆలయంలో గురు స్వాముల ఆధ్వర్యంలో శుక్రవారం ఇరుముడి కట్టుకొని కేరళ లోని శబరిమలకు దాదాపు 50 మంది స్వాములు బయలుదేరారు.

## గోవిందరాజుల స్వామి సన్నిధిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి,జనవరి03:



ప్రభాతవార్త చందుర్తి మండలం సనుగుల గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామివారిని శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు,. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గోవిందరాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,నాయకులు ఏగోళం శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, రామిని సాయి కృష్ణ, బొడిగె అనిల్, బొల్లిపల్లి చిరంజీవి, నాగిరెడ్డి, దూది శ్రీనివాస్,ముస్కు ముకుంద రెడ్డి,అజయ్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోజుకో వేషం మారుస్తున్న ఎమ్మెల్సీ కవిత

**- డీసీసీ కార్యదర్శి బాలసాని శ్రీనివాస్ గౌడ్**

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



ఇందిరా పార్క్ వద్ద కల్వకుంట్ల కవిత చేస్తున్న బీసీ మహా ధర్నాలో సావిత్రీబాయ్ ఫూలే జయంతి రోజున ఆ మహనీయురాలి విగ్రహం పెట్టుకోవడం చూస్తుంటే ఆ మహానుభావురాలి ఆత్మక్షోభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ సెక్రెటరీ బాలసాని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం ఆయన వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో మాట్లాడుతూ లిక్కర్ కేసులో తీహార్ జైలుకు వెళ్లి తెలంగాణ పరువు తీసిన కవిత రోజుకో వేషం మారుస్తూ నేడు బీసీల ధర్నా చూసి ఊసరవెల్లి సైతం సిగ్గుతో చచ్చిపోతుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేళ్ల దొరల నిరంకుశ పాలనలో 33 వున్న బీసీల రిజర్వేషన్స్ ను బందిపోట్లు వలె దోచుకున్నది బందిపోట్ల రాష్ట్ర సమితి కాదా?అలాంటి బందిపోటు రాణి నేడు బీసీల రిజర్వేషన్ల కోసం ధర్నా చేయడం హంతకుడే సంతాప సభ పెట్టిన చందంగా ఉందని చమత్కరించారు. బీసీల హక్కులను బలిగొన్న బలిదేవత బీఆరెస్ కు బీసీల ఉసురు తగిలే అధికారం పోయిందని మీరు కూడా తీహార్ జైలుకు పోయారన్నారు. బీసీల కోసం ఇలాంటి లక్ష ధర్నాలు చేసినా కోటి దానాలు చేసినా ఆ పాపం ఈ జన్మలో పోయేది కాదని తెలంగాణ బీసీ బిడ్డలకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో మనసా వాచా కర్మణా కులగణన ప్రక్రియలో నిమ్నమైన విషయం జగద్విదితం అని స్పష్టం చేశారు. ఇక బీసీల మహా ధర్నా పేరుతో కవితమ్మ చేస్తున్న హడావిడి చూసి తెలంగాణ ఆడబిడ్డలు ముక్కున వేలేసుకుంటున్నారని అన్నారు

# వేములవాడ వార్త

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

చందుర్తి డిసెంబర్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో 3 వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు సునీత, అంగన్వాడి ఉపాధ్యాయులు అనిత, మంజుల చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చందుర్తి,జనవరి03: ప్రభాతవార్త :



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల, మల్యాల సాధన ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా విద్యా వ్యాప్తికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు.అనంతరం మహిళ ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, నాగమణి, హరిష్మా,మాధవి, నవ్య, జోష్ణ,సంయుక్త,రాణి లు ఉన్నారు.అలాగే ఎన్గల్ అంబేద్కర్ సంఘం, మండల ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

చందుర్తి జనవరి 3 ప్రభాతవార్త:



భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను చందుర్తిలో తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి తాహ సిల్దార్ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహ సిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నవీన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అండగా ఉంటా..

– మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి

– మంథనిలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**మంథని,ప్రభాతావార్త:**

ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే చట్టసభల్లో పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తానని కరీంనగర్, ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. శుక్రవారం మంథని మండల కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలసి ప్రచారం నిర్వహించారు...రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీమెజారిటీ తో గెలిపించాలని కోరారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని. విద్య రంగంనుండి తాను ఎమ్మెల్సీ గా బరిలోకి దిగుతున్నాని.. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతానని వెల్లడించారు.. రాష్ట్ర వ్యాప్తంగా చాలా లైబ్రరీ లలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్నామని వెల్లడించారు .. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాల యాలను సందర్శించి.. తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు... రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపే తానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకిలైబ్రరీ లకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా



అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు..పోటీ పరీక్షల ఆశావాహులకు వీఎన్ఆర్ ఫౌండేషన్ చేయూతను ఇస్తుందని గుర్తు చేశారు.. కరీంనగర్ జిల్లా కేంద్రం లోని గివిబివీ ఫంక్షన్ హాల్ లో నెల రోజుల పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను అందజేసినట్లు వెల్లడించారు ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు




## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన ఈంగేశి రూపకు 20,500 రూపాయల, బిక్కినేని అనిల్ రావుకు 60వేల రూపాయల, బండి చంద్రమౌళికి 30వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. అదేవిధంగా మారేడుగొండ ఐలమ్మకు 1,00,116 రూపాయల కల్యాణ చెక్కు అందజేశారు. సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కును మంజూరు చేయించినందుకు లబ్ధిదారులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

రామగిరి ప్రభాతవార్త:




మహిళ విద్యకు సావిత్రీబాయి ఫూలే చేసిన సేవలకు గుర్తింపుగా సావిత్రీబాయి ఫూలే జయంతి ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించింది. కాబట్టి తేదీ: 03.01.2025న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పండుగలా నిర్వహించుకోవాలని, ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడుతూ సెంటనరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు.సావిత్రిబాయి పూలే భారతదేశంలో ఆడపిల్లల విద్య కోసం పనిచేసిన ఒక కార్యకర్త, సామాజికంగా నిర్మించిన వివక్షాపూరిత పద్ధతుల సంకెళ్ల నుండి విముక్తి పొందడానికి చదువే ఇదే మూలం అని ఆడపిల్లలకు విద్యను అందించాలని దృఢ సంకల్పంతో పోరాడిన చైతన్య మూర్తి నుండి పోరాట స్ఫూర్తిని పొంది మహిళలోకం అన్ని రంగంలో ముందుండాలని కోరారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగరాజకుమారి లయన్స్ క్లబ్ సభ్యులు,పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఇందిరా, రజిత అనిషా,జ్యోతి, స్వాతి, సౌమ్య అపూర్వ, వసంత, కోమలత, సౌజన్య, బిందు,మోనిక ,కావ్య మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ పేరును యధావిధిగా కొనసాగించాలి

రామగిరి ప్రభాతవార్త:



గతంలో రత్నాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పేరును ఇదే విధంగా కొనసాగించాలని తాజా మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటీసీ పల్లె ప్రతిమపీవీరావు కోరారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాలకు శుక్రవారం వినతి పత్రం అందించారు. రామగిరి మండలంలో ఏర్పాటు చేస్తున్న సహకార సంఘంకు రత్నాపూర్ పేరును కొనసాగించాలని కోరారు. రత్నాపూర్ మేడిపల్లి శివారులో సుమారు 3వేల ఎకరాల భూమి ఉందని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నారు.గతంలో ఇక్కడ రత్నాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమును కమాన్ పూర్ సంఘంలో కలిపిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తిరిగి రత్నాపూర్ పేరుతో కొనసాగించాలని కోరారు. దీనికి సంబంధించి గతంలో పాత పాసుబుక్కులు, రసీదులను వినతి పత్రానికి జతపరిచినట్లు తెలిపారు.

## గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

రామగిరి ప్రభాతవార్త:

రామగుండం3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం శుక్రవారం స్థానిక రామగిరి అతిథి గృహం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో గుర్తింపు సంఘం డిప్యూటి జనరల్ సెక్రెటరి వై.వి.రావు, ఏరియా బ్రాంచ్ సెక్రటరి యం.రామచంద్రరెడ్డి, ప్రాతినిధ్య సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.టి.రావు, ఎస్.విజయ్ రాఘువ, భాస్కర్ రాజు, జి.తిరుపతి, ఎ.రామారావు, సాయికృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు టు జిఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు కొలిపాక నాగేశ్వర రావు, సిహెచ్.వెంకట రమణ, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టి ఆఫీసర్ యం.రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మంథని, ప్రభాతవార్త:

తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి ఉపాధ్యాయురాలుగా అనేక మహిళ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందించడం జరిగిందన్నారు. సమాజంలోని కులతత్వం పై అలుపెరగని పోరాటం చేసి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి, నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి పోరాటం చేసి, పీడిత ప్రజలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ఫ్ అధ్యక్షులు పెర్షవెన మోహన్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకె.బోస్ 78వ జన్మదిన వేడుకలను గోదావరిఖనిలోని టిఎన్‌టియుసి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, టిఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకె.బోస్ ఆయురారోగ్యాలతో ఉండి కార్మికుల హక్కుల సాధనలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్ల రవీందర్, గుండబోయిన ఓదెలు, చిటికెల రాజలింగం, నరెడ్డి స్వరాజ్యం, ఖుషి నర్మద, బిక్కం వీరేందర్, కామెర రాజబాబు, సుందిళ్ల స్వామి, వేల్పుగొండ నర్సయ్య తదితరులున్నారు.

## మహిళల విద్యకు ఆద్యురాలు సావిత్రి బాయి పూలే

– ముత్తారం తహశీల్దార్ పి.సుమన్

ముత్తారం, ప్రభాతవార్త.



మహిళల విద్యకు ఆద్యురాలు సావిత్రి బాయి పూలే అని ముత్తారం తహశీల్దార్ పి.సుమన్ అన్నారు. ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బహుజన సమాజంతోపాటు అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు కూడా దిద్దలేని అజ్ఞానం, మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న అంధకార యుగంలో సావిత్రి బాయిపూలే జన్మించారని, మహిళా వివక్షతపై, సమాజంలోని అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన భారత దేశ తొలి మహిళ సావిత్రి బాయి పూలేని, మహిళా సాధికారతకు ఆమె నిలువెత్తు రూపమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ ఎండి.షఫీ, సీనియర్ సహాయకులు ఎ.భవానీ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియత విద్య బోధకుల సమావేశం విజయవంతం చేయండి

మంథని ప్రభాతవార్త:



ఈనెల 5న అనియత విద్య పర్యవేక్షకులు బోధకుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ స్టేట్ నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్స్ అండ్ ఇన్స్‌స్ట్రక్టర్స్ అసోసియేషన్ నాయకులు మాడుపోజు వెంకటరాజం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5న ఆదివారం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో అనియత విద్య బోధకుల ఉద్యోగ సాధన కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అనియత విద్య బోధకులు తప్పనిసరిగా ఈ సమావేశంలో హాజరు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు సమ్మిరెడ్డి ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరైతునట్లు ఆయన పేర్కొన్నారు. పెద్ద సంఖ్యాలో అనేక విద్య బోధకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# సిద్ధార్థ ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పు

ధర్మారం ప్రభాతవార్త

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన సీనియర్



పాత్రికేయులు దేవి రాజమల్లయ్య చిన్న కుమారుడు దేవి సిద్ధార్థ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ముస్కూరి జితేందర్ రావు, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

### ప్రభు త్వజూనియర్ కళాశాల విద్యార్థి

ధర్మారం ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న గుల్లకోటకు చెందిన మడ్డి వంశీ అక్టోబర్ 03నుండి5వ తేదీ వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన ఎస్ జి ఎఫ్ గీ17 హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలో కరీంనగర్ జిల్లా జట్టు తరఫున పాల్గొని సిల్వర్ మోడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ దురిశెట్టి అనంత రామకృష్ణ , అధ్యాపకులు విద్యార్థిని శాలువాతో సన్మానించి అభినందించారు.

# వెంగలాపూర్ సహకార సంఘం ఏర్పాటు చేయాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని వెంగళపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ వెంగలాపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్ జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ వెంగలాపూర్ గ్రామంలో 1980 సంవత్సరంలో నందిపల్లి, రాపల్లి, బిబిరాజ్ పల్లె ,మల్లన్న పేట, శంకరరావుపేట, గంగాపూర్, ఇబ్రహీంనగర్, వెంగలాపూర్ గ్రామాలతో కలిపి ప్రభుత్వం వెంగలాపూర్ సొసైటీగా రిజిస్ట్రేషన్ చేసిందని. అట్టి సొసైటీకి సభ్యులు సర్వేనెంబర్ 448/ఉ లో ఏడు గుంటల నర భూమిని కొనుగోలు చేశారని 2005 సంవత్సరం వరకు వెంగలపూర్ సొసైటీగానే కొనసాగించారని 2006లో సొసైటీని గొల్లపల్లి సొసైటీలో విలీనం చేశారన్నారు. అట్టి సొసైటీనీ తిరిగి వెంగలాపూర్ లో ఏర్పాటు చేయాలని కోరారు. సొసైటీ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల గ్రామాల రైతులకు అనుకూలంగా ఉంటుందని వారి సౌకర్యార్థం వెంగళాపుర్ గ్రామంలోనే సొసైటీ ఏర్పాటు చేయాలని కోరారు



# ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని,సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,

ఎండపల్లి ప్రభాతవార్త,

మండలంలోని అంబారీ పేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాంపల్లి ఆధ్వర్యంలో రేకుర్తి హాస్పిటల్ సహకారంతో ఉచిత నేత్ర వైద్యం శిబిరం నిర్వహణకు సంబంధించిన కరపత్రము శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్ గుండాటీ గోపిక జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాబోయే మంగళ వారం రోజున ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో, లయన్స్ ఐ హాస్పిటల్ రేకుర్తి డాక్టర్ల బృందం చే ఉచిత నేత్ర వైద్య శిబిరము నిర్వహించబడుతుందని కంటి చూపు లోపాలు ఉన్నవారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు ,కంటిలో శుక్లాలు ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ అవసరం ఉన్నచో వెంటనే రేకుర్తికి ఉచిత బస్సు సౌకర్యంతో తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించ బడునని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దుంపేటి తిరుపతి క్లబ్ ఎక్స టెన్షన్ చైర్ పర్సన్ సామ ఎల్లారెడ్డి కార్యదర్శి తుమ్మల రమణారెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోర్లకుంట రాజయ్య కొమురయ్య, జువ్వ అశోక్, దర్శనాల అశోక్, ఆరెల్లి మహేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా,సావిత్రి భాయి పూలే జయంతి మహోత్సవం

ఎండపల్లి ,ప్రభాత వార్త

మ్తండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో భారతదేశం గర్వించదగిన మహిళామణి దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే జయంతి కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యా. యులు చందూరి రాజిరెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలతి, ప్రశాంత్,నరేష్ కుమార్, కృష్ణారెడ్డి, శిరీషా ,నిఖిత,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు. మాలతి, శిరీషా లను ఘనంగా సన్మానించారు.



# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

బుగ్గారం ప్రభాతవార్త 3

జనవరి జగిత్యాల జిల్లా బుగ్గార మండలం గోపులాపూర్ గ్రామంలో



బిఆర్ఎస్ కార్యకర్త కల్లెం మోహన్ తండ్రి గారైన కల్లెం లింగన్న 70సం.ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు మండల కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పూలే జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త...

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పూలే జయంతినీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జి. చంద్రయ్య మరియు డా. ప్రమోద్ కుమార్ సీనియర్ అద్యాపకులు రహీం , రామచంద్ర లు మాట్లాడుతూ విద్యార్థులు బాలిక విద్య ఆవశ్య కతను, సావిత్రిబాయి పూల యొక్క గొప్పతనాన్ని గురించి ప్రసంగించారు. మహిళా విద్యా ప్రాముఖ్యత గురించి, ఆనాటి సామాజిక నేపథ్యాన్ని, సావిత్రిబాయి పూలే దంపతుల ఆదర్శ జీవితం గురించి, ఆ కాలంలో సమాజాభివృద్ధికి మహిళా విద్యనే ప్రామాణికమని వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా. వాసవి గారు, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. శ్రీలత , సుజాత , అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బధరూర్ వాగులో చేపల వలకు చిక్కుకున్న కొండచిలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం ధరూర్ వాగులో మత్స్యకారులు చేపల కోసం ఉంచిన వలలో చిక్కుకున్న కొండచిలు వగమనించిన స్థానికులు గంగపుత్ర సంఘానికి సమాచారం ఇవ్వగా వారు అటవీ అధికారులకు సమాచారం అందించారు అటవీ అధికారులు మత్స్యకారులు వలలో చిక్కుకున్న భారీ కొండచిలువను వల నుంచి బయటకు తీసి అడవి ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టారు

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.

మెట్ పల్లి, ప్రభాతవార్త:

అర్హులైన నిరుపేదలకు ఖిఇందిరమ్మ ఇళ్లఖి పథకం వర్తిసుందని,ఇందిరమ్మ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పలు వార్డులలో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా శుక్రవారం ఇంటింటి సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని, ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలను గుర్తించి మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.సర్వే సిబ్బంది దగ్గర ఉండి వివరాలను నమోదు చేపించి, త్వరితగతిన సర్వేని పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో, శ్రీనివాస్ డిపిఓ, రఘు వరణ్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

నర్సరీ, వైకుంఠధామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామంను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నర్సరీలో చెట్లను పరిశీలించి, రకరకాల పండ్ల పూల చెట్లను పెంచాలని,మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠధామం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని,మంచి పూల మొక్కలను నాటాలని సూచించారు.



# బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

**- ఆపరేషన్ స్మైల్ IIను విజయవంతం చేద్దాం-బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



బాలా కార్మికులు కనిపిస్తే సమాచారం అందించాలని, ఆపరేషన్ స్మైల్ 11 ను విజయవంతం చేద్దాం,బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ 11 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం జనవరి 01 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ 11ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు.ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని, క్షణికావేశంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని అన్నారు.ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు.గత సంవత్సరం నిర్వహించిన ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తప్పిపోయిన పిల్లలను వెతికి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి,బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. సిరిసిల్ల, వేములవాడ డివిజన్ స్థాయిలో ఒక సబ్ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టి లు,వివిధ రకాల పరిశ్రమలు,బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి లేదా పోలీస్ లకు సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనం కలెక్టర్ కీమియా నాయక్ , అతను ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిడబ్ల్యూసి చైర్మన్ అంజయ్య, డీఎంహెచ్ వో రజిత, ఎస్.ఐ రమేష్,షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

**- ప్రభుత్వ అవసరాల నిమిత్తం అప్పజెప్పిన భూమిలోనే పాగా**
**- ఇష్టారాజ్యంగా ఆక్రమణ,రేకుల షెడ్ల నిర్మాణం**
**- అటువైపు చూడని అధికారులు**
**-చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు**

తంగళ్ళపల్లి,జనవరి 3,ప్రభాతవార్త:

ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి సొంత భూమిలో మాదిరిగా రెండు రేకుల షెడ్లను నిర్మాణం చేసి ఆక్రమించుకున్నారు.ప్రభుత్వం అవసరాలకు నిమిత్తం తీసుకున్న భూమిలోనే పాగా వేశారు.యదేచ్ఛగా సుమారు 6 నుండి 8 ఎకరాల వరకు ఇష్టరాజ్యంగా ఆక్రమణ చేశారు.సర్కారు భూములకు హద్దురాలు లేకపోవడంతో గుట్టు చప్పుడు కాకుండా ఆక్రమిస్తున్నారు.ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే అడిగేవారు ఉండరనే ధీమాతో భూములను ఆక్రమించుకొని స్వాధీన పరచుకోవడం గమనార్హం..

**భూముల ఆక్రమణ**

తంగళ్ళపల్లి మండలం లోని సారంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 464 లో 81 ఎకరాల 28 గుంటల భూమి ఉంది.ఇందులో ప్రభుత్వ అవసరాల నిమిత్తం రెవెన్యూ శాఖ వారు సుమారు 26 ఎకరాలు ప్రభుత్వానికి అప్పగించారు.మిగతా ప్రభుత్వ భూమి పేదలకు, దళితులకు పట్టాలు ఇచ్చి నట్టు సమాచారం.కాగా 464 సర్వే నెంబర్ లో ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ వారు అప్పగించిన భూమికి చుట్టుపక్కల ఉన్న ఇద్దరు బిఆర్ఎస్ నాయకులు 6 నుండి 8 ఎకరాల వరకు అక్రమంగా కబ్జా చేసి రెండు షెడ్లు నిర్మాణం చేపట్టి ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు రికార్డులను మాత్రమే చూస్తున్నారని,కబ్జాకు గురవుతున్న భూములవైపు తొంగి చూడడం లేదని గ్రామస్తులను నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.



**కబ్జాకు గురైతే చర్యలు తీసుకుంటాం**

**–తహశీల్దార్ జయంత్**

ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తెలిస్తే సర్వే చేస్తాం.సర్వేలో భూమి కబ్జాకు గురైనట్టు తెలిస్తే ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి చర్యలు తీసుకుంటాం అని తాసిల్దార్ జయంత్ తెలిపారు..

## బ్యాడ్మింటన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులుగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ బ్యాడ్మింటన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపీచంద్ శుక్రవారం నాడు బ్యాడ్మింటన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులుగా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును అధికారికంగా ప్రకటించారు.ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఇండియా ఉపాధ్యక్షుడు పుల్లెల గోపీచంద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వెంటనే డంపింగ్ యార్డ్ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకు రావాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

వెంటనే డంపింగ్ యార్డ్ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకు రావాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్, రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పాలక సంస్థ పరిధిలోని పలు ఏరియాలను సందర్శించారు. రామగుండంలోని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందరేఇ్శంచి, పూర్తి సామర్థ్యంతో పని చేసేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. నీటిని పూర్తి శుద్ధి చేసిన తరువాతనే బయటకు వదలాలని అన్నారు. అలాగే ప్లాంట్‌లో పని చేసే సిబ్బందికి అవసరమైన మరుగుదొడ్లు తదితర వసతులు కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఓసిపి 4 సమీపంలో డంపింగ్ యార్డ్ కొరకు సింగరేణి సంస్థ కేటాయించిన స్థలం ఉపయోగంలోకి తీసుకుఆవాలని ఆదేశించారు. అనంతరం గోదావరి ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటికను సందర్శించారు. శ్మశాన వాటికలో అంత్యక్రియల కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు, సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. శ్మశన వాటికలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని అన్నారు. రామగుండం నగర సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామన్, డిఈ శాంతి స్వరూప్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధూకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి తదితరులున్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మండలం నుంచి ఒక మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రి బాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని అన్నారు. సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో విద్య ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మెట్ పెల్లి,ప్రభాతవార్త:



రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులు సత్వరమే పరిష్కరిం చాలని, అధికారులు సమయ పాలన తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మెటుపల్లి ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కల ెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డు గదులను, పరిసరాలను పరిశీలించి,పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కోర్టు కేసులు, ధరణి దరఖాస్తులను పరిశీలించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా....?

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- వేములవాడ బీసీ సంక్షేమ హాస్టల్ ఆకస్మిక తనిఖీ**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా...? అని విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆరా తీశారు. వేములవాడ పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ లోని విద్యార్థుల వసతి గదులు, ఆవరణ, పరిసరాలు, స్టోర్ రూం, కిచెన్ గదిని పరిశీలించారు. డిప్లొమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. రోజూ మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా...? అని ఆరా తీశారు. రానున్న పరీక్షలకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. హాస్టల్ లో ఎందరు విద్యార్థులు ఉంటున్నారో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మి నారాయణను అడగగా, 97 మంది విద్యార్థులు ఉంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నిత్యం విద్యార్థులతో ఆయా పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని పేర్కొన్నారు.